కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 292 విశాఖపట్నం, 07 సెప్టెంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

సెప్టెంబర్ 9న ఏయూ స్నాతకోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం 87,88,89,90ల సంయుక్త స్నాతకోత్సవం ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఏయూ స్నాతకోత్సవ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ స్నాతకోత్సవానికి చాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరవుతారని, ముఖ్య అతిథిగా జి.ఎం.ఆర్ సంస్థల అధినేత ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ జి.ఎం రావు హాజరై స్నాతకోత్సవ ప్రసంగం అందిస్తారన్నారు. స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్లను పరిశ్రమలు-శాస్త్ర రంగంలో అవంతి ఫీడ్స్ సంస్థ ఎం.డి అల్లూరి ఇంద్రకుమార్ (డివిస్సీ),

(మిగతా 2లో)

'వన్ నేషన్ - వన్ ఓట్'

ఎన్నికలకు ముందు దొంగ ఓట్ల పంచాయితీ

ఆంధ్రప్రదేశ్‌లో దొంగ ఓట్ల చుట్టూ రాజకీయం కొనసాగుతుంది. అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా దొంగ ఓట్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. రెండు పార్టీలు ఎవరికీ వారు తమ పార్టీ సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని ఎదుటి పార్టీపై ఆరోపణలు చేస్తున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాపై దృష్టి పెట్టాయి. రాష్ట్రంలో ఓట్ల గల్లంతు, నకిలీ ఓట్లపై ఎవరికి వారు తమ వాదనను వినిపిస్తున్నారు. 2019 ఎన్నికలకు ముందు కూడా ఇదే అంశం రాష్ట్రంలో కీలకంగా మారింది. తాజాగా మళ్లీ ఎన్నికల వేళ మళ్లీ ఓట్ల గల్లంతు అంశం పెద్ద చర్చగా మారింది. విజయవాడ, విశాఖపట్నంలో దొంగ ఓట్లు సృష్టించి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేసారంటూ ఆ పార్టీ నేతలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు చేసారు. ఇక ఉరవకొండ నియోజక వర్గంలో ఓట్ల తొలగింపుపై ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసారు. అటు వైఎస్సార్‌సీపీ కూడా ఇదే ఆరోపణలు చేస్తోంది. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి పయ్యావుల కేశవ్ ఇచ్చిన ఫిర్యాదుపై కేంద్రం ఎన్నికల సంఘం యాక్షన్ లోకి దిగింది. ఓట్ల తొలగింపు ఎన్నికల కమిషన్ నియమాలకు వ్యతిరేకంగా జరిగిందంటూ గుర్తించింది. ఓట్ల తొలగింపునకు కారకులుగా ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అనంతపురం జెడ్పీ సీఈవోలుగా పనిచేసిన భాస్కర్ రెడ్డి, స్వరూపా రాణిలను సస్పెండ్ చేసారు రాష్ట్ర అధికారులు.

(మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ ఐసెట్-2023 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 8 నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు మొదటి విడత ఐసెట్-2023 అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రభుత్వం బుధవారం (సెప్టెంబర్ 6) విడుదల చేసింది. రాష్ట్రంలో ఉన్న కళాశాలల్లో కన్వీనర్ కోటాలో వెబ్ కౌన్సెలింగ్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియను ఉన్నత విద్యామండలి చేపట్టనుంది. ఈ ఏడాది ఎంట్రన్స్ టెస్టులు పూర్తయి చాలాకాలం గడిచినప్పటికీ ప్రవేశాల ప్రక్రియ మాత్రం ఆలస్యం అవుతూ వచ్చింది. కాలేజీల్లో ఫీజుల నిర్ధారణ, అఫిలియేషన్ ఆలస్యం కావడం వంటి అంశాలతో కౌన్సిలింగ్ కాస్త ఆలస్యం అవుతోందని ఉన్నతవిద్యామండలి అధికారులు చెప్పారు. గత మే నెల 24వ తేదీన జరిగిన ఐసెట్ ఎంట్రన్స్‌లో అర్హత పొందిన విద్యార్థులు ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చని అధికారులు తెలిపారు. అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు సెప్టెంబర్ 27వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

మొదటి విడత ఐసెట్-2023 కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదే

కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల తేదీ: సెప్టెంబర్ 7, వెబ్ కౌన్సెలింగ్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ:

(మిగతా 2లో)

కోర్టు ప్రాంగణంలో దొంగా పోలీస్ ఆట

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చదివే వాళ్లకు ఈ వార్త కాస్త ఆసక్తిని, ఆనందాన్ని కలిగించినా ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసులతో పాటు మొత్తం విశాఖ నగర పోలీసులను ఆందోళనకు గురి చేసిన సంఘటన ఇది. బాత్ రూమ్‌లోనే దాక్కున్న దొంగ క్షణకాలంలో అదృశ్యం అయ్యేసరికి అతనికి కాపలాగా వచ్చిన ఏఆర్ పోలీసుల గుండె జారిపోయినంత పనైంది. ఆ తొందరలో అక్కడే ఉన్న బాత్ రూంలో నక్కి ఉన్న ఆ దొంగను గుర్తించ లేకపోయారు. ఒకసారి బాత్ రమ్‌ను తనిఖీ చేసినా గుర్తు పట్టకపోవడం, ఇంకేముంది పారిపోయాడని ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం, వెంటనే ఆ చుట్టుపక్కల స్టేషన్‌లతో పాటు నగరం అంతా అలెర్ట్ ప్రకటించడం, బస్‌స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లు అన్నింటిలో వందల మంది పోలీసులు వెళ్లి జల్లెడ పట్టడం ప్రారంభం అయ్యింది. ముఖ్యంగా గాజువాక సమీప ప్రాంతాల్లో ఆటోలు, బైకులు చివరకు నడచివెళ్తున్న వారిని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేసి కానీ వంపలేదు. అయినా ఫలితం దక్కలేదు. మూడు గంటల సేపు వందలాది పోలీసులు ఆ పనిలో నిమగ్నమయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ఓ దొంగతనం కేసులో విచారణకు వచ్చి మరో కేసులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ

(మిగతా 2లో)

జీ-20 వేదికను అలంకరించిన 27 అడుగుల నటరాజ విగ్రహం విశిష్టత

దేశ రాజధాని ఢిల్లీలో జీ-20 శిఖరాగ్ర సదస్సుకు అతిథ్యమిస్తున్న ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో ప్రత్యేక ఆకర్షణగా నటరాజ స్వామి విగ్రహం నిలవనుంది. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన ఈ నటరాజ విగ్రహాన్ని అష్టధాతువులతో తయారు చేశారు. భారత మండపం ప్రధాన ద్వారం దగ్గర దీన్ని ఇప్పటికే అమర్చారు. 27 అడుగుల ఎత్తులో ఉన్న ఈ నటరాజ విగ్రహం దాదాపు 20 టన్నుల బరువు కలిగి ఉంది. ఈ విగ్రహం ఎనిమిది లోహాలతో తయారు చేయబడిందిఇందులో 87 శాతం రాగి, 10 శాతం జింక్, 3 శాతం సీసం, తగరం, రజతం, స్వర్ణం, పాదరసం, ఇనుము ఉన్నాయి. ఏడు నెలల రికార్డు సమయంలో ఈ భారీ విగ్రహాన్ని తయారు చేశారు.

ఇకపోతే, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 'అష్టధాతు' విగ్రహం చోళుల కాలం నాటి సంప్రదాయ శిల్పకళా సాంకేతికత, సంప్రదాయ మైనపు పోత విధానంలో శిల్పశాస్త్ర కొలతలకు అనుగుణంగా ఈ విగ్రహాన్ని తమిళనాడులోని స్వామిమలైకి చెందిన స్థపతి రాధాకృష్ణన్ తయారు చేశారు. రాధాకృష్ణన్ 34 తరాలుగా ఈ విగ్రహాల తయారీలో నిమగ్నమై ఉంది.

ఈ విగ్రహాన్ని ప్రశంసిస్తూ ప్రధాని మోదీ తమిళ్, ఇంగ్లిష్‌లో రెండు ట్వీట్స్ చేశారు. భారత మండపంలో ఏర్పాటు చేసిన నటరాజ విగ్రహం మన సమున్నత సంస్కృతి, చరిత్రను గుర్తుకు తెస్తుందని అన్నారు. జీ-20 శిఖరాగ్ర సదస్సుకు ప్రపంచమంతా తరలివస్తున్న వేళ భారతదేశ ప్రాచీన కళాత్మకత, సంప్రదాయాలకు

(మిగతా 2లో)

రూ.3.45 కోట్ల వ్యయంతో ఊటగెడ్డ పార్కు అభివృద్ధి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర ప్రజలకు ఆహ్లాదం కొరకు పార్కులను అభివృద్ధి పరుస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 3 పచనం 28వ వార్డు పరిధిలోని సుమారు రూ.3.45 కోట్ల వ్యయంతో అభివృద్ధిపరిచిన ఊటగెడ్డ పార్కును తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ, వార్డ్ కార్పొరేటర్ పల్లా అప్పలకొండ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎంతో సుందరమైన విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నగరంలో పలు పార్కులను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. అందులో భాగంగా 28వ వార్డు ఊటగెడ్డ ప్రాంతంలో 1.77 ఎకరాలలో అభివృద్ధి పరిచిన పార్కును ప్రారంభించామన్నారు. పార్కులో ప్రహరీ, పచ్చదనం, తాగునీరు, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ మొదలైనవి ఏర్పాటు చేశామన్నారు. అలాగే లైటింగ్ ఫౌంటెన్ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. విశాఖ నగరం అభివృద్ధికి, పర్యాటకులకు సందర్శకులకు ఆహ్లాదం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు ఇస్తున్నారని తెలిపారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉందని ఎంతోమంది పర్యాటకులు నగరానికి వస్తారని వారందరికీ ఆహ్లాదం కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం పనిచేస్తున్నట్లు తెలిపారు . అలాగే జీవీఎంసీ పార్కుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక ఇంజనీరు సుధాకర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
పరమ గురువుల దివ్యాశీస్సులతో



కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మశ్రీ శ్రీశ్రీశ్రీ 1011 బర్వానీ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

"హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన"
కార్యక్రమానికి స్వాగతం
బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి ఆధ్వర్యంలో
శ్రీ కందాళ వేంకటసత్యశ్యామ్, శ్రీమతి అరుణ గాయిత్రి దంపతుల సంకల్పంతో
జరుగుతున్న కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో భాగంగా
తేది : 10-09-2023 ఆదివారం ఉదయం 8 గంటల నుండి
శ్రీ ఆకొండి వెంకట్రావు మాస్టారు గారి ఆధ్వర్యంలో
(శ్రీ॥శే॥ వి.వి.ఎల్. శాస్త్రిగారి శిష్యులు)
చింతామణి గణపతి భజనమండలి, విశాఖపట్నం వారిచే

దత్త పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

(శ్రీమతి పూరుగంటి రత్నమాల, శ్రీమతి ప్రయాగ అన్నపూర్ణ, శ్రీమతి పుల్లాబట్ల సరస్వతి, శ్రీమతి పుల్లాబట్ల రామలక్ష్మి, శ్రీమతి సుసర్ల కళ్యాణి, శ్రీమతి కందర్ప భగవతి) గార్ల నేతృత్వంలో

దత్తపీఠం, ఉత్తర పీఠాధిపతి, శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ

భక్తులచే 108 మార్లు హనుమాన్ చాలీసా పఠించబడును.
వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, యమ్.వి.పి.కోలని, విశాఖపట్నం.
జ్యోతి ప్రజ్వలన
శ్రీమతి గుమ్ములూరి శారదా సుబ్రహ్మణ్యం గారు
(ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసులు)
అందరూ విచ్చేసి ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని గురుకృప, శ్రీ సీతారాముల అనుగ్రహము మరియు హనుమంతుని ఆశీస్సులు పొందగలరని ఆశిస్తూ....

శ్రీమతి కొడుకుల కృష్ణవేణి
శ్రీ పి. దుర్గారావు గారు
కీ॥శే॥ వి.వి.ఎల్. శాస్త్రిగారి శిష్య బృందం
ఆహ్వాన సంఘం
డి.శ్రీనివాస్
వి.వి.ఆదినారాయణ మూర్తి
మారుతి (సువర్లల అభయ మారుతీ పీఠం)
శ్రీమతి తటవర్తి శిరీష శ్రీరామ్
(సంపాదకులు : విశాఖ సమాచారమ్)
వివరములకు :
శ్రీ మతి అరుణ గాయత్రి సెల్: 9160885953
మధ్యాహ్నం 1 గంట నుండి అన్నప్రసాద వితరణ

ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధికి ప్రణాళికలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, పాత పోస్ట్ ఆఫీస్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం ఆధునీకరణకు చర్యలు చేపడతామని, స్టేడియంలో ఉన్న భవనం ఆధునీకరించడానికి అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్టేడియంలో ముఖ్యంగా పారిశుధ్యం లోపించిందని భవనాల పైన గ్యాలరీలోనూ పిచ్చి మొక్కలు అధికంగా ఉన్నాయని వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. స్టేడియంలో ఆర్వో ప్లాంట్‌తో పాటు మెకానికల్ విభాగానికి చెందిన వర్క్షాలు అధికంగా ఉన్నాయని వాటిని మెకానికల్ విభాగానికి అప్పజెప్పాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు.

అనంతరం పాత పోస్ట్ ఆఫీస్ ప్రాంతాన్ని సందర్శించి క్యూన్ విక్టరీ విగ్రహాన్ని ఆధునికరించాలని, పాత పోస్ట్ ఆఫీస్ వద్ద 80 అడుగులు లేదా 100 అడుగుల రోడ్డు విస్తరణ చేసేందుకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

పాత పోస్ట్ ఆఫీస్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు మనుగడలో లేనందున దాని స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు, కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజు, వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు సంతోషి, సుధాకర్, ఏసిపి వినయ్, క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు గోవిందనాథ్ రెడ్డి, ఎస్ ఎస్ ఆర్ కె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ప్రతులకు, ప్రకటనలకు

సెల్: 9393949345

8247526179

ఓటమి భయంతోనే యువగళానికి వైకాపా అడ్డంకులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): యువగళానికి ప్రజల నుండి వస్తున్న స్పందన చూడలేకే జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నారని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. లోకేష్ బాబు యువగళం ప్రజాగళంగా మారిందనీ అన్నారు. ఓటమి భయంతోనే యువగళం పాదయాత్రకు వైకాపా అడ్డంకులు సృష్టిస్తుందని ఆరోపించారు. పశ్చిమ గోదావరి భీమవరం మండలం తాడేరులో వైసిపి శ్రేణులు కర్రలు రాళ్లతో దాడి చేసి ప్రభుత్వం సహకారంతో పోలీసులతో అర్ధరాత్రి క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చి దాడి చేసి తెలుగుదేశం పార్టీ శ్రేణులను వాలంటీర్లను అక్రమ అరెస్టు చేశారని ఆరోపించారు. బుధవారం అనకాపల్లి పట్టణం, గవరపాలెంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాటాడారు. దాడులు చేసిన వారిని పదిలేసి గాయాలు పాలైన వారిని పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో పాదయాత్రకు ముందస్తు అనుమతులు తోసే పాదయాత్ర కొనసాగిస్తున్న లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ఇప్పటికే దాడులు అని అన్నారు. జగన్ రెడ్డి సూచనలతోనే వైసిపి నాయకులూ వైకాపా రౌడీ మూకలను, దొంగలు, రౌడీలను, దోపిడీదారులను, విధ్వంసకారులను, రెచ్చగొట్టి పాద యాత్ర క్యాంపు కార్యాలయాలపై దాడులు చేయించారని ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో లోకేష్ ప్రవేశించినప్పటి నుండి రోడ్డుకి ఇరువైపులా వైసిపి స్టిక్కర్లను పోలీసులే అధికారుల దగ్గర ఉండి కట్టించారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి దుస్థితిని ఏనాడూ కూడా చూడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ నరేంద్ర, తలారి కాళీ నాయుడు, పోలారావు త్రినాథ్, కరణం శ్రీనివాసరావు, మొయ్యా నూకరాజు, రాపేటి రాము, వెంకటరావు, ఆకుల నానాజీ, సాలాపు నాయుడు, నరసింగరావు, బుద్ధ కాళి విశ్వనాథ్, భాను చంద్ర అఖిల్, గణేష్, వానపల్లి కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆచారం జోడ్లల పండుగ అందరూ పాటించాలి : కురుసా

పాడేరు, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామంలో గిరిజన సంస్కృతి జోడ్లల పండగ సందర్భంగా గ్రామంలో శంఖు దేవుడు పూజ చేసిన బియ్యపు గింజలతో జజ్జక, కసిం, జతరెంగి, చిడ్డి, మంగ కొమ్మలతో పంట భూమి వేచి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మన గిరిజన ప్రాంతంలో వ్యవసాయ పూర్తి అయిన తరువాత మొదటి కోర కొత్త పండగ చేసిన 5 రోజులు తరువాత జోడ్లల పండగ అందరూ చేసి గిరిజన ఆచారం పాటించి మన సంప్రదాయం కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, మండల నాయకులు కొర్ర బొంజు బాబు, పాంగి భూషణం మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎంపీ సత్యవతికి వినతి పత్రం సమర్పించిన వార్డెన్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి, కశింకోట మండల ఎస్. సి, బి.సి వసతి గృహాల వార్డెన్లు, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మని ఎంపీ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వసతి గృహాల వార్డెన్లు వసతి గృహాలలో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన కొరకు వినతి పత్రాన్ని ఎంపీ సత్యవతికి అందజేశారు. దీనిపై ఎంపీ స్పందిస్తూ మంత్రి అమర్నాథ్, జిల్లా కలెక్టర్ రవి సుభాష్‌ల సూచనలతో తన ఎంపీ నిధులను కేటాయించి వసతి గృహాల అభివృద్ధి చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల జిల్లా ప్రెసిడెంట్ ఎస్.సత్యనారాయణ, సెక్రటరీ పి.నారాయణ, బీహెచ్.రామయ్య, పి.నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 07-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

తిథి : బ. అష్టమి రా. 07.42
నక్షత్రం : రోహిణి ప. 03.12
వర్జ్యం : రా. 08.58 ల 10.36

కుషాక్ మిలియు స్లావియా యొక్క కాత్తీ వేరియంట్లతో సంబరాల్లో మునిగిపోయిన స్కోడా ఆటో ఇండియా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రుషాక్ ఒనిక్స్ ప్లస్ వేరియంట్ లో పరిచయం చేయబడింది. స్లావియా యాంబిషన్ ప్లస్ ట్రిమ్ పొందుతుంది. రెండు కార్లు ప్రత్యేకమైన క్రోమ్ ప్యాకేజీతో పాటు ఆకర్షణీయమైన ధరలో అదనపు సరితో వస్తాయి. రెండు వేరియంట్లకు ప్రత్యేకమైన ఎక్స్‌టెంజ్ మరియు కార్పొరేట్ ఆఫర్లు ప్లస్ పరిధులు పరిమిత వ్యవధి వరకు అందించబడతాయి.

భారతదేశంలో అత్యంత సురక్షితమైన, అత్యధిక రేటింగ్ పొందిన, క్రాస్-టెస్టెడ్ కార్ల తయారీదారులైన స్కోడా ఆటో ఇండియా, కుషాక్ ఒనిక్స్ ప్లస్ మరియు స్లావియా యాంబిషన్ ప్లస్లతో రెండు కొత్త ఉత్పత్తి వేరియంట్లను ప్రకటించింది. రెండు వేరియంట్లు పండుగ ధర, ఆకర్షణీయమైన కొత్త ఎక్స్‌టెంజ్ ప్రయోజనాలు మరియు ప్రత్యేక కార్పొరేట్ ప్లాన్లను కలిగి ఉంటాయి. అన్నీ పరిమిత కాలానికి మాత్రమే.

కుషాక్ ఒనిక్స్ ప్లస్ అన్ని కొత్త 8.16 గ్రేస్ అల్లాయ్ లను మరియు విండో క్రోమ్ గార్నిషును కలిగి ఉంది. ఫ్రంట్ గ్రిల్ రిఫ్ట్ మరియు వెనుక ట్రంక్ గార్నిష్ ఇప్పుడు క్రోమ్లో ఫినిషింగ్ పూర్తి చేసుకున్నాయి. ఒనిక్స్ ప్లస్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్తో జతచేయబడిన 1.0 %బూ%) ఇంజన్ ద్వారా శక్తిని పొందుతుంది. కుషాక్ ఒనిక్స్ ఫస్ ధర రూ 11.594 లక్షలు మరియు ప్రత్యేకంగా క్యాండీ వైట్ మరియు కార్బన్ స్టీల్ రంగులలో అందుబాటులో ఉంటుంది.

స్లావియా యాంబిషన్ ప్లస్ ఫ్రంట్ గ్రిల్, లోయర్ డోర్ మరియు ట్రంక్ గార్నిష్ కోసం క్రోమ్ ప్యాకేజీతో అలంకరించబడింది. కారు అంతర్నిర్మిత డాష్కమ్ను కలిగి ఉంటుంది మరియు ఇప్పటికే ఉన్న అన్ని ఎంపికలో అందుబాటులో ఉంటుంది. కుషాక్ ఒనిక్స్ ప్లస్ మాదిరిగానే, స్లావియా అంబిషన్ ప్లస్ కూడా 1.0 టిఎసిఐ ఇంజన్తో ప్రత్యేకంగా వస్తుంది. కన్వమర్లు 6-స్పీడ్ మాన్యువల్ మరియు ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ అప్షన్ల మధ్య ఎంచుకోవచ్చు. స్లావియా అంబిషన్ ప్లస్ ప్రత్యేక పండుగ ధర రూ. 12.499 లక్షలు.

మేడ్-ఫర్-ఇండియా, రెడీ - ఫర్-ది-వరల్డ్ MQB-AO-IN ప్లాట్ఫారమ్ ఆధారంగా, కుషాక్ మరియు స్లావియా కంపెనీ యొక్క ఇండియా 2.0 ప్రాజెక్ట్ భాగం మరియు స్కోడా ఆటో ఇండియా 2022లో గొప్ప అమ్మకాలతో అతిపెద్ద సంవత్సరంగా ఉండటంలో కీలక పాత్ర పోషించాయి. ఈ కార్లు పెద్దలు మరియు పిల్లల కోసం గ్లోబల్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్లో పూర్తి 5-స్టార్లను సంపాదించాయి.

(మొదటి పేజీ తరువాయిలు)

సెప్టెంబర్ 9న ఏయూ స్నాతకోత్సవం

సాహిత్యం-కళా రంగాలలో ఎస్.వి యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి కొలకలూరి ఇనాక్(దిలీట్)లకు అందిస్తామన్నారు.

స్నాతకోత్సవంలో డాక్టరేట్‌లను 690 మంది, మెడల్స్‌ను 600 మంది అందుకోవడం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవానికి 2500 మంది వరకు హాజరు అవుతారన్నారు. ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు స్నాతకోత్సవం ప్రారంభం అవుతుందన్నారు. డాక్టరేట్‌లు, మెడల్స్‌ను అందుకునే వారిని ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు అనుమతిస్తామన్నారు. నిర్ధారిత తమసాయానికి వారు తమకు కేటాయించిన సీట్లో ఆసీనులు కావాలని సూచించారు. ముందస్తుగానే అభ్యర్థులకు దీనికి సంబంధించిన సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవాన్ని ఒక విజయోత్సవంగా నిర్వహిస్తామన్నారు. కోవిడ్ కారణంగా స్నాతకోత్సవం రెండు వర్షాలుగా వాయిదా పడిందన్నారు. త్వరలో మిగిలిన రెండు స్నాతకోత్సవాలను సైతం పూర్తిచేస్తామన్నారు.

వివిధరంగ సమావేశంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, టి.కోభక్తి, వై.రాజేంద్ర ప్రసాద్, జి.శశిభూషణ రావు, కె.విశ్వేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

'వన్ నేషన్ - వన్ ఓట్'

సస్పెన్షన్ వ్యవహారాన్ని తమకు పాజిటివ్‌గా మలుచుకుంది తెలుగుదేశం పార్టీ. ఓట్ల గల్లంతు, దొంగ ఓట్లకు సంబంధించిన ఆధారాలతో ఢిల్లీ వెళ్లి మరీ కేంద్ర ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసారు చంద్రబాబు మేమేందుకు చూస్తూ ఉండాలి అనుకున్న వైసీపీ కూడా సాక్ష్యాలతో సహా చంద్రబాబు కలిసిన రోజే వైసీపీ ఎంపీలు కూడా సీఈసీని కలిసి ఫిర్యాదు చేసారు. ఇలా ఏపీ సీఈవో నుంచి కేంద్ర ఎన్నికల సంఘం వరకూ ఆంధ్రప్రదేశ్ లోని రెండు ప్రధాన పార్టీలు ఫిర్యాదులు చేసుకుంటూ వస్తున్నాయి. తాజాగా మరో కొత్త డిమాండ్ ను తెరమీదకు తీసుకొచ్చింది వైస్సార్ కాంగ్రెస్ పార్టీ. వన్ నేషన్-వన్ ఓట్ అనే డిమాండ్ తో ముందుకు వెళ్తుంది వైసీపీ.

వన్ నేషన్-వన్ ఓట్ అంటూ ఆధార్-ఓటర్ ఐడీ అనుసంధానం చేయాలనే డిమాండ్ - తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అంటే 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. చెల్లని ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, అక్రమ ఓట్లు, ఒకే పేరుతో రెండు ఓట్లు ఇలాంటి రకరకాల అవకతవకలు జరిగాయనేది వైసీపీ వాదన. ఇలాంటి ఓట్లు మొత్తం 59.18 లక్షలు ఉన్నట్లు వైఎస్సార్సీపీ గణాంకాలతో సహా చెబుతుంది. ఏటిలో చాలాఓట్లు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటున్నారు అధికార పార్టీ నేతలు. టీడీపీ హయాంలో సేవామిత్ర యాప్ ద్వారా 50 లక్షల ఓట్లు తొలగించారని చెబుతున్నారు. బ్లూప్రాగ్, ఐటీ గ్రిడ్ డేటా చౌర్యంపై నేటికీ కేసులు నడుస్తున్నాయంటున్నారు. అప్పుడు టీడీపీ చేసిన తప్పులను ప్రస్తుతం తమపై రుద్దే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. రాష్ట్రంలో 60 లక్షల దొంగ ఓట్లపై పరిశీలన జరుగుతోందని చెబుతున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాను కలిసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొత్త డిమాండ్ ను ఈసీ ముందుంచారు. ఓటర్ ఐడీ కార్డులను ఆధార్ కార్డులకు అనుసంధానం చేయాలంటూ మాజీ మంత్రి పేర్ని నానితో పాటు పలువురు వైసీపీ నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మీనాను కోరారు. వన్ నేషన్-వన్ ఓట్ అనే కాన్సెప్ట్ ను అమలుచేయాలని వివరించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు నివారించాలంటే ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయాలని మీనాకు వివరించినట్లు నేతలు తెలిపారు. 2023 ఓటరు జాబితా ప్రకారం ఒకే ఓటరు ఐడీతో చిన్నచిన్న మార్పులతో 40 లక్షల నకిలీ ఓట్లు తెలంగాణలో ఉంటే ఆంధ్రప్రదేశ్ లో 16 లక్షల 59 ఓట్లు ఉన్నాయంటూ ఈసీకి లెక్కలతో సహా సమర్పించారు. ఈ ఓట్లను అన్నింటినీ సరిచూడాలని కోరినట్లు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, వన్ నేషన్-వన్ ఓట్ కు తెలుగుదేశం పార్టీ కూడా సిద్ధంగానే ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. దొంగ ఓట్లపై టీడీపీ పోరాటం చేస్తుంది కావున.. ఆధార్ తో ఓటర్ ఐడీ అనుసంధానానికి తమకు ఎలాంటి ఇబ్బంది లేదని టీడీపీ నేతలు చెబుతున్నారు. అయితే ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండటంతో ఇది ఎంతవరకూ అమలవుతుందనే అనుమానాలు కూడా వస్తున్నాయి.

ఇప్పటికే దొంగ ఓట్లపై ఎన్నికల కమిషన్ స్పెషల్ ఫోకస్

ఓటర్ల జాబితాలో అవకతవకలపై రెండు ప్రధాన పార్టీలు వైట్కాసీసీ, టీడీపీ ఒకరిపై ఒకరు పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ పంచాయితీ ఢిల్లీ వరకూ వెళ్లింది. అటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా కూడా ఇప్పటికే ఫిర్యాదులపై స్పందించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ లో భాగంగా ఓట్ల జాబితాను పూర్తి స్థాయిలో పరిశీలన చేసేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసారు. అలాగే దొంగ ఓట్ల ఆరోపణలు వచ్చిన నియోజకవర్గాల్లో ర్యాండమ్ గా జాబితాలు మరోసారి చెక్ చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసారు. సెప్టెంబర్ ఏడో తేదీ లోగా ఈ ప్రక్రియ పూర్తి చేసేలా ఈసీ ముందుకెళ్తుంది. సెప్టెంబర్ 25లోపు ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులుపై కలెక్టర్లు దృష్టి పెట్టాలని సీఈవో మీనా ఆదేశాలు జారీ చేసారు. అయితే ఓటర్ జాబితాకు ఆధార్ కార్డు అనుసంధానాలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ దాన్ని తప్పనిసరిగా ప్రకటించలేదు. తాజాగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదనపై ఎన్నికల కమిషన్ ఎలా ముందుకెళ్తుందనేది ఉత్కంఠగా మారింది.

ఆంధ్రప్రదేశ్ ఐసెట్-2023 కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 8 నుంచి 14వ తేదీ వరకూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలు: సెప్టెంబర్ 9 నుంచి 16 వతేదీ వరకూ, ప్రత్యేక కేటగిరీ విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్: సెప్టెంబర్ 12, వెబ్ ఆప్షన్ నమోదు తేదీలు: సెప్టెంబర్ 19 నుంచి 21 వ తేదీ వరకూ, వెబ్ ఆప్షన్లు మార్చుకునే తేదీ: సెప్టెంబర్ 22.

కాగా ఏపీ ఐసెట్ 2023 ప్రవేశ పరీక్షను మే 24వ తేదీన నిర్వహించిన సంగతి తెలిసిందే. ఐసెట్ ప్రవేశ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 49,162 మంది దరఖాస్తుకున్నారు. వీరిలో దాదాపు 44 వేల మంది పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలు జూన్ 15వ తేదీన విడుదలయ్యాయి. ఐసెట్-2023లో సాధించిన ర్యాంకు ఆధారంగా సెప్టెంబర్ 8 నుంచి నిర్వహించే కౌన్సెలింగ్‌లో సీట్లు కేటాయిస్తారు. 2023-24 విద్యా సంవత్సరానికి గానూ ఏపీలోని పలు యూనివర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. పూర్తి వివరాలకు అధికారిక వెబ్‌సైటును సందర్శించవచ్చు.

కోర్టు ప్రాంగణంలో దొంగా పోలీస్ ఆట

సందలంటిని పోలీసులను పరిగెట్టించిన ఈ ఖైదీ పేరు పంకజ్ కుమార్ యాదవ్. తండ్రి నోలాట్ సింగ్ యాదవ్, వయసు 27 సంవత్సరాలు మాత్రమే. ఇతని స్వగ్రామం బీహార్ రాష్ట్రం, సివాన్ జిల్లా బాంగ్రా పాన్డ్, మహారాజ్ గంజ్ సమీపంలోని తెత్తా గ్రామం. ఈ అంతరాష్ట్ర దొంగ విశాఖలో పలు చోట్ల దొంగతనాలకు పాల్పడ్డాడు. అయితే మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు నేరాల్లో అతని పాత్ర రుజువైంది. అందులో ఒకటి Cr no 230/2023. u/s 379 & 411 IPC సెక్షన్‌లు కాగా ఈ కేసులో ఇటీవల గాజువాక కోర్టు దోషిగా నిర్ధారించింది. 2 సంవత్సరాల పాటు కఠినమైన కారాగార శిక్షతో పాటు రూ. 5,000 జరిమానా కూడా విధించింది.

మరొక దొంగతనం కేసులో కోర్టు ఏవారంటు గార్డ్‌తో వచ్చిన ఖైదీ

ఇప్పటికే విశాఖ కేంద్ర కారాగారంలో ఒక కేసులో శిక్ష అనుభవిస్తున్న పంకజ్ యాదవ్‌ను మల్కాపురం స్టేషన్‌లో నమోదైన క్రైం నంబర్ 86/22 కేసులో వాయిదా కోసం ఈరోజు సెంట్రల్ జైలు నుంచి గాజువాక మూడవ ఏసీఎంఎం కోర్టుకు తీసుకొచ్చారు. అతనికి ఇద్దరు ఆర్డ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుళ్లను గార్డ్‌గా నియమించి కోర్టుకు తీసుకొచ్చారు. అయితే కోర్టు వ్యవహారం ముగిశాక నేచర్ కాల్ కోసం అంటూ ఎస్కార్ట్ వాళ్ళ దగ్గర నుంచి కాస్త ముందుకు వెళ్లినట్టు నటించి గోడ దూకి పారిపోయాడు. కళ్ళ ముందే క్షణాల్లో జరిగిన ఆ పరిణామాన్ని ఊహించని ఏఆర్ కానిస్టేబుళ్లు దొంగను వెంబడించినా వాడి ఆచూకీ కనిపెట్టలేక పోయారు.

మళ్లీ అదే కోర్టు బాత్‌రూమ్‌లో

ఎక్కడ వెతికినా కనిపించకపోవడంతో గాల్లోగా వచ్చిన ఏఆర్ కానిస్టేబుళ్లు వెంటనే కంట్రోల్ రూమ్‌కు, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. క్షణాల్లో వైర్లెస్ రేడియో మెసేజ్ సమీపంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు వెళ్ళింది. వెంటనే స్టేషన్ ల నుంచి రోడ్లపైకి వచ్చిన జోన్ 2 పోలీసులు మొత్తం జల్లెడ పట్టారు. మొత్తం రాత్రి 7.30 గంటల వరకు ఆ ప్రాంతంలో అణువణువూ జల్లెడ పట్టారు. ఈ లోపు ఎటైనా పాటిపాతాడేమో అని అతని ఫోటో తెప్పించి అన్ని బస్ స్టేషన్ లు, రైల్వే స్టేషన్‌లకు సమాచారం ఇచ్చారు. అయినా ఎక్కడా ఆచూకీ లభించలేదు. అంతర్ రాష్ట్ర దొంగ కావడంతో మరింత క్రుంగుంగా వెతకడం ప్రారంభించారు. అదే సమయంలో అసలు పారిపోయిన చోటు నుంచి వెతకడం ప్రారంభించిన ఒక బృందానికి దొంగ పంకజ్ యాదవ్ అక్కడే బాత్ రూమ్‌లో నక్కి దొరకడంతో తక్షణం మళ్లీ దొరికినట్టు అన్ని స్టేషన్లకు సమాచారం ఇచ్చారు. అప్పటి దాకా ఊపిరి బిగపట్టి ఉన్న పోలీసులు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

అలా క్షణకాలం పాటు అప్రమత్తంగా లేకపోవడంతో ఆ ఏఆర్ కానిస్టేబుళ్లు పడ్డ యాతన నిజంగా మాటల్లో వర్ణించలేం. అందుకే కాస్సె పనుల్లో మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో తెలియచెప్పేందుకు ఇది తాజా ఉదాహరణ.

జి-20 వేదికను అలంకరించిన 27 అడుగుల నటరాజ విగ్రహం ఏర్పాటు

నిదర్శనంగా నిలుస్తుందని ట్వీట్‌లో ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఈ ఏడాది జి-20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. జి20 కోసం.. దేశ రాజధాని ఢిల్లీ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఢిల్లీలోని కీలక భవనాలు, రోడ్లు విద్యుత్ కాంతులతో దగదగలాడుతున్నాయి. వెయ్యి కాంతులతో మెరిసిపోతున్నాయి. సమావేశాల సందర్భంగా ఢిల్లీ వ్యాప్తంగా కేంద్రం భారీ భద్రతను ఏర్పాటు చేసింది. అన్ని చోట్ల భద్రత బలగాలను మోహరించారు. డెలిగెట్స్ బస చేసే భవనాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో మెట్రో స్టేషన్లను కూడా మూసివేయించారు.

విశాఖ సమాచారమ్

గురువారం 07-09-2023

వైకుంఠపాళి

జీవితంలో ఏం కావాలనుకుంటారో అది చాలామందికి దక్కదు. దక్కకపోవడం సహజంగా బాధను కలిగిస్తుంది. దక్కినదాంట్లోనే ఆనందం వెతుక్కునేవారు మరోరకం. తృప్తి, అసంతృప్తి అనేవి మనుషుల ఆలోచనా విధానంలో ఉంటాయి. కొందరు నిరంతరం కావాల్సినదానికోసం ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటారు. ఏ పద్ధతిలో అన్నది ముఖ్యం. కోరిక ఉండాలి. దాన్ని నెరవేర్చుకునేందుకు కృషి జరగాలి. ఫలితం ఎలాగున్నా ప్రయత్నంలో మాత్రం ఆనందం పొందాలి. లక్ష్యసాధనలో పండుగ జరుపుకోవాలి.

గమ్యం చేరుకున్నప్పుడు ఆనందం ఎలాగూ ఉంటుంది. ఒకవేళ చేరుకోకపోయినా ఆ ప్రయాణంలోని కుతూహలాన్ని పరిపూర్ణంగా అనుభవించ గలగాలి. ఆట ఆడటం ఒక రకమైన ఆనందాన్ని ఇస్తే, గెలుపు మరోరకమైన ఉత్సాహాన్ని నింపుతుంది. లోకంలో గెలుపునే ఆనందంగా తీసుకుంటారంతా. ప్రక్రియ, ప్రయాణం, ప్రయత్నం - మూడింటిలోనూ ఆనందముంటుందని గ్రహించాలి.

వైకుంఠపాళి అందరికీ పరిచయమున్న ఆట. పాములు, నిచ్చెనలు, పాచికలు వేయడం, ముందుకు అడుగులు వేయడం... మెట్టుమెట్టుకీ ఒక అనిశ్చితి, అనుమానం, ఆతురతతో కూడిన నిరీక్షణ. ఒక మజిలీ నుంచి మరో మజిలీకి చేరేసరికి అక్కడ నోరు తెరుచుకున్న పామో, పైకి చేర్చే నిచ్చెనో దర్శనమిస్తాయి. పాము నోట్లో పడకుండా తప్పించుకున్నప్పుడు ఒక నిశ్చింత. ఏది ఎప్పుడు ఎవరికి ప్రాప్తిస్తుందో తెలియదు. ఎవరు పరమపద సోపానాన్ని చేరుకుంటారోనని పాచికలు వేసిన ప్రతిసారీ ఒక ఉత్కంఠే. ప్రయాణం సుఖవంతమో, క్లిష్టతరమో ఎవరూ ఊహించలేరు. ఆడేవారి చేతిలో ఉన్నది పాచికలు వేయడం మాత్రమే. జరిగేదంతా అదృష్టం మీదే ఆధారపడి ఉంటుందనుకోవాలి.

అదృష్టం, దురదృష్టం అన్నవి జీవనక్రీడ సాగించే మనిషి చేతుల్లో లేదనే తాత్విక భావానికి వైకుంఠపాళి దర్పణం పడుతుంది. అందుకే దాన్ని మోక్షపటం అంటారు. మనిషి నిమిత్తమాత్రుడు. మనిషి జీవితంలో ఎదురయ్యే హెచ్చుతగ్గులు, ఆటుపోట్లు జాదూగా గోచరిస్తున్నప్పుడు మనిషి చేతిలో ఏముంది అనే సంశయం తలెత్తక మానదు. మనిషిని అవి నిస్సహాయ స్థితిలోకి నెట్టివేసినట్లు అనిపిస్తుంది.

అన్నీ కలిసివస్తే అదృష్టవంతుడిగా చలామణీ అయ్యే మనిషి గెలుపును కేవలం తన ప్రతిభగా ప్రకటించుకోవడం ఎంతవరకు సమంజసం?

ఆటలో పాల్గొనకపోతే సోమరితనం కలగడం ఒక్కటే కాదు. సరదా కోల్పోతారు. ఆడేవారి పక్కన కూర్చుని తిలకించడం, వారి ఆటను ఎగతాళి చేయడం సరైన పద్ధతి కాదు. తెలివైనవారు ఆటలో పాల్గొంటారు. ఫలితాలపైన దృష్టి నిలపకుండా ఆనందిస్తారు. జయాపజయాలు తమ అధీనంలో ఉండవని, సంభావ్యతను తెలుసుకుని మసలుకుంటారు.

దురదృష్ట సర్పాలు కిందకు పడేస్తుంటే, అదృష్టపు నిచ్చెనలు పైపైకి తీసికెళ్తుంటాయి. కొన్నిసార్లు సర్పం తోకభాగానికి పక్కనే అదృష్టపు నిచ్చెన అందలం ఎక్కించడానికి సిద్ధంగా ఉంటుంది. అదృష్టం చివరన దురదృష్టమూ పొంచి ఉంటుంది. మనిషికి ఎప్పుడు, ఏది ఎదురవుతుందో తెలియదు. ప్రతి ఒక్కరికీ జీవితాంతం అశ్చర్యాలు, సాహసాలు, చర్య, ప్రతిచర్యల సమాహారమే జీవితం. మంచిపనుల సంచితాల ఫలితం నిచ్చెనలైతే, చెడు పనుల పర్యవసానం పాములుగా భావించాలి.

జీవితం ఎలా రూపు దిద్దుకుంటుందో, ఎక్కడెక్కడ మలుపులు తిరుగుతుందో ఎవరూ చెప్పలేరు. మనం చేసే మంచి పనులే మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని భావించేవారు కొందరైతే, మనం గతంలో చేసుకున్నదాన్ని బట్టే ఈ స్థితి అని విశ్వసించేవారు మరికొందరు. ఈ వైకుంఠపాళిలో ఎవరూ ఏదీ ఊహించలేరు, నియంత్రించ లేరు. ఎదురయ్యే అనుభవాన్ని ఏ విధంగా తీసుకుంటామన్నదే ముఖ్యం. అదే జీవితసత్యం.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ప్రకటన నెం. 30235744, తేది. 24.08.2023
పని పేరు: LHB ఎసి కోచ్‌ల కొరకు 4.5 KW ఫ్రైస్ట్ స్థాయిపై పోర్టబిల్ ఇన్సులేటర్ మరియు బ్యాటరీ ఛార్జర్ RDSO స్పెసిఫికేషన్ RDSO/PE/SPEC/AC/0183, REV-1, 2018 క్రింద. టెండర్ నోటీసులు: TPI. పరిమాణం: 24 నెలలు
మీరు మీ మెయిల్‌బాక్స్‌ను ఇంకా క్రియాశీలం చేయకపోతే దయచేసి చేయండి మరియు సమయం: 26.09.2023లోపు 1800 గంటలకు
పూర్తి వివరాలు అందుకోవడం కోసం www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-544/O/23-25

భారత్ మండపంలో నటరాజ ప్రతిమ

భారత్ మండపంలో ఏర్పాటు చేసిన భవ్యమైనటువంటి నటరాజ ప్రతిమ భారతదేశం యొక్క సమృద్ధమైన చరిత్రను మరియు సంస్కృతిని కళ్ళకు కట్టే ఒక నిదర్శనంగా ఉన్నదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ 'ఎక్స్' మాధ్యమంలో నమోదు చేసిన ఒక ట్వీట్‌ను ప్రధాన మంత్రి షేర్ చేస్తూ "భారత్ మండపమ్‌లో భవ్యమైనటువంటి నటరాజ ప్రతిమ మన సంపన్నమైన చరిత్ర మరియు సంస్కృతుల తాలూకు విభిన్నమైన పార్శ్వాలను సజీవంగా నిలబెడుతున్నది. ప్రపంచ దేశాలు జి-20 శిఖర సమ్మేళనానికి కొలువుదీరనున్న వేళలో, ఇది భారతదేశం యొక్క శతాబ్దాల పురాతన మైనటువంటి కళాత్మకతను మరియు సంప్రదాయాలను కళ్లకు కట్టేటువంటి ఒక నిదర్శనంగా ఉండనుంది."అని పేర్కొన్నారు.

ఒకరి ఇంట్లో మరొకరు గృహప్రవేశం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): టిడ్కో గృహాల సముదాయాలలో బుధవారం ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. యలమంచిలి పట్టణంలో జాతీయ రహదారి పక్కన నిర్మించిన టిడ్కో గృహాలలో సి 4 బ్లాక్‌లో గల 7వ ప్లాట్ ఒకరి పేరు మీద కేటాయించబడింది. జూలై 3,4 తేదీలలో ఇంటి పట్టాలు, ఇంటి తాళాలు పంపిణీ చేశారు. ఇలా పంపిణీ చేసిన తరుణంలో ఒకే ప్లాట్‌కి సంబంధించి రెండు తాళాలను ఇద్దరు లబ్ధిదారులకు ఇచ్చారు. ఈ ఇద్దరిలో ఒకరిది సి 4 బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 7వ ప్లాట్ కాగా మరొకరిది అదే బ్లాక్‌లో ఫస్ట్ ఫ్లోర్‌లో 7వ ప్లాట్. మున్సిపల్ అధికారులు పీరిద్దరికి గ్రౌండ్ ఫ్లోర్‌లో 7వ ప్లాట్ తాళాలు ఇవ్వడంతో ప్రస్తుతం గ్రాహణ మాసం కావడంతో ఫస్ట్‌ఫ్లోర్ వారు గ్రౌండ్ ఫ్లోర్‌లో హిందూ సాంప్రదాయ పద్ధతిలో గత శుక్రవారం గృహప్రవేశం చేసేసారు.

బుధవారం నాడు సి 4 బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్ 7వ ప్లాట్‌కి సంబంధించిన అసలు లబ్ధిదారులైన వారు వచ్చి ఆ ప్లాట్ తమదని వాళ్ళకిచ్చిన పట్టాలను చూపించి తక్షణమే ఖాళీ చేయాలన్నారు. వాలంటీర్ సహాయంతో సంబంధిత మున్సిపల్ అధికారిని ఫోన్‌లో సంప్రదించగా తాళంతో సంభంధం లేదని పట్టా ప్రకారం ఎవరి పేరు మీద ప్లాట్ ఉందో వారిదే అ ప్లాట్ అని ఫస్ట్ ఫ్లోర్ ప్లాట్ వాళ్ళు వాళ్ళకి కేటాయించిన ప్లాట్‌కి వెళ్లిపోవాలని సూచించినట్లు సమాచారం. 432 ప్లాట్లకు ఒకేసారి సమావేశం ఏర్పాటు చేసి తాళాలు అందజేయడంతో ఈ సమస్య ఏర్పడి ఉండచ్చని పలువురు అనుకున్నారు. ఇది తెలిసిన మరికొంతమంది లబ్ధిదారులు మున్సిపల్ అధికారులు ఇచ్చిన తాళాలు తీసేసి తమ సొంత తాళాలను వారి వారి ప్లాట్‌లకు వేసుకున్నారు.

కొనసాగుతున్న "ముత్యాల' వితరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముత్యాల వెంకటేశ్వర రావు కుటుంబీకులు తమ సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా ముత్యాల వెంకటేశ్వర రావు తనయుడు ముత్యాల సతీష్, (సంజయ్) బుధవారం నుండి తాము చేస్తున్న, చేయబోతున్న సేవా కార్యక్రమాలను ప్రజాళికి బద్ధంగా చేసేందుకు తగు రూట్ మ్యాప్ తయారు చేసుకోవడం జరిగింది. దానికి అనుగుణంగా ఎలమంచిలి అనకాపల్లి నియోజకవర్గం మ్యాన్ ఆఫ్ యాక్షన్ నిర్వహించేందుకు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. అనకాపల్లి ఎలమంచిలి నియోజకవర్గాలలో ముత్యాల కుటుంబీకులకు విపరీతమైన బంధువర్గం ఉండటంతో పాటు, తన సేవా కార్యక్రమాలు గత రెండేళ్లుగా విస్తృతంగా చేసి ప్రతి గ్రామంలో కూడా వారి యొక్క సేవా నిరతి చాటుకున్నారు. త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్న ముత్యాల వెంకటేశ్వరరావుకు ఈ రెండు నియోజక వర్గాలలో విపరీతమైన సామాజిక దోర్వాటుతో పాటు బడుగు బలహీన వర్గాలు మద్దతు విపరీతంగా ఉండటంతో ఈ రెండు నియోజకవర్గాలపై దృష్టి సారించారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగి ప్రజల మద్దతు పొందేందుకు సతీష్ ఎదురు చూస్తున్నారు. ముత్యాల ఫ్యామిలీ నుండి ప్రజాప్రతినిధిని ఎన్నుకునేందుకు ప్రజలు కూడా సంసిద్ధులుగా ఉన్నట్టు ఆయా నియోజకవర్గాల ప్రజలు ఉత్సాహంతో ఉన్నారు.

సంక్షేమ పథకాలతో బాగుపడిన లబ్ధిదారుల జీవితాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల జీవితాలు బాగుపడ్డాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. స్థానిక అంబయ్య కాలనీలో పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకి రామరాజు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఒకరిద్దరూ అంగవైకల్యంతో బాధపడుతూ ప్రభుత్వ నుంచి ఆర్థిక సహాయం కావాలని మంత్రి అమర్నాథ్ను కోరగా, వాటికి సంబంధించినవివరాలను తనకు అందజేస్తే, ప్రభుత్వ ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగేఈ ప్రాంతంలో కొన్నిచోట్ల పైప్ లైన్లను మార్చాలని స్థానికులు మంత్రికి విజ్ఞప్తి చేయగా, సంబంధిత అధికారులను పిలిచి, దీనికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలో తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. పట్టణాలు, పల్లెల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని ఆయన అన్నారు. సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మవద్దని, పథకాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తుందని, వీలైతే మరింత మరింత మందికి పథకాలు చేరే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు. విశాఖ నగరానికి దీటుగా అనకాపల్లి పట్టణాన్ని తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి పట్టణ సుందరీకరణలో భాగంగా ఆయన బుధవారం పలు శంకుస్థాపనలు చేశారు. వైజాగ్ నుంచి సుంకరమెట్ట జంక్షన్ వరకు 342.60 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అలాగే సుంకరమెట్ట జంక్షన్ నుంచి శారదా బ్రిడ్జి వరకు 361 లక్షల రూపాయలతో నిర్మించనున్న తారు రోడ్డు, సెంట్రల్ మెరిడియన్, పుట్ పాత్ నిర్మాణం పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే బయ్యవరం గ్రామంలో గొల్లవిల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన 30 సీసీ కెమెరాలను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, సూరాంబిక ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, వైకాప పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బాజుల రమేష్, నాయకులు మల్ల బుల్లిబాబు, డాక్టర్ జి రామ్మూర్తి, సకల గోవింద, కే.యం.నాయుడు, అల్ల నాగేశ్వర రావు, కలగా గున్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఇదిలా ఉండగా అనకాపల్లిలోని సూరాంబిక అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ , ఈవో బందారు ప్రసాద్ మంత్రి అమర్నాథ్‌కు వివరించారు.

గూగుల్ ఉద్యోగులకు సుందర్ పిచాయ్ సుదీర్ఘ లేఖ

సెర్చింజన్ అనగానే గుర్తొచ్చే మొట్టమొదటి పేరు గూగుల్. టెక్నాలజీపై అంతగా అవగాహనలేని వారు ఇంటర్నెట్ అంటే గూగుల్‌లో వెతకమనే అనుకుంటుంటారు! శోధించడం అనే పదానికి 'గూగుల్ చేయడం' పర్యాయపదంగా మారిందంటే దీని ప్రభావం అర్థం చేసుకోవచ్చు. అలాంటి గూగుల్ ప్రారంభమై 25 సంవత్సరాలైంది. ఈ నేపథ్యంలో సీఈఓ సుందర్ పిచాయ్ ఉద్యోగులనుద్దేశించి సుదీర్ఘ లేఖ రాశారు. అందులో ఆయన వ్యక్తిగత అనుభవాలతో పాటు గూగుల్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

కొన్ని సంవత్సరాల క్రితం తన తండ్రితో ఎలా కమ్యూనికేట్ చేసేవారో ఈ సందర్భంగా సుందర్ గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు తన పిల్లలు సమాచారాన్ని క్షణాల్లో ఎలా బదిలీ చేయగలుగుతున్నారో చెప్పారు. ఈ విషయంలో వచ్చిన మార్పులే తరాలు మారుతున్న కొద్దీ వస్తున్న మార్పులకు నిదర్శనమని వివరించారు. ఒకప్పుడు అలవాటు పడటానికి సంవత్సరాలు పట్టిన సాంకేతికత నేటి పిల్లలు క్షణాల్లో ఆకళింపు చేసుకుంటున్నారని తెలిపారు. ఒకప్పుడు సైన్స్ ఫిక్షన్ కథల్లా విన్నవే, ఇప్పుడు పిల్లల కళ్ల ముందున్నాయని పిచాయ్ పేర్కొన్నారు.

నల్ల మరమ్మతు నుంచి గూగుల్ ఇంటర్వ్యూ వరకు :

కుప్పలు తెప్పలుగా ఉన్న సమాచారాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరికీ ఒక క్రమ పద్ధతిలో అందించాలన్న లారీ పేజ్, సెర్గీ బ్రిన్ ఆలోచనతోనే గూగుల్ మిషన్ ప్రారంభమైందని సుందర్ గుర్తు చేశారు. అలా గూగుల్ సెర్చ్ పేరిట తీసుకొచ్చిన ప్రొడక్ట్ ప్రపంచవ్యాప్తంగా

కోట్లాది మందికి పరిష్కారాలను వెతికి పెట్టిందని తెలిపారు. సరైన సమాధానాలు వెతికి పెట్టే గూగుల్ సామర్థ్యాన్ని చూసిన తాను ఆశ్చర్యపోయేవాడినని తన పాత రోజులను గుర్తుచేసుకున్నారు. 'కారుతున్న నల్లాను మరమ్మతు చేయడం ఎలా?' దగ్గరి నుంచి తాను ఉద్యోగం కోసం వెతుకుతున్న సమయంలో 'గూగుల్ ఇంటర్వ్యూని ఎదుర్కోవడం ఎలా?' వరకు అనేక ప్రశ్నలకు గూగుల్ తనకు సమాధానమిచ్చినట్లు తెలిపారు. సమయం గడుస్తున్న కొద్దీ తాను ప్రశ్నలు అడిగిన తీరులో పాటు గూగుల్ సమాధానం ఇచ్చే విధానంలోనూ చాలా మార్పులు వచ్చాయని వివరించారు.

సమాచారంలో సమానత్వం:

ప్రఖ్యాత యూనివర్సిటీలో ఓ ప్రొఫెసర్‌కు వెనుకబడ్డ దేశంలో ఓ పేద విద్యార్థికి ఒకే తరహా సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావడం గూగుల్ వల్లే సాధ్యమైందని పిచాయ్ తెలిపారు. ఈ క్రమంలో చిన్న వ్యాపారాలకు సైతం ప్రకటనల ద్వారా గూగుల్ పెద్ద అవకాశాలను తీసుకొచ్చిందని వివరించారు. ఓ కంపెనీ అందిస్తున్న సేవలు, ఆ సేవలు అవసరమైన కస్టమర్లను ఒకే వేదిక మీదకు తీసుకురావడం గూగుల్‌తో సాధ్యమైందని తెలిపారు.

సక్సెసలే కాదు:

గూగుల్ ఇప్పుడు కేవలం సెర్చ్ బాక్స్ మాత్రమే కాదని సుందర్ తెలిపారు. పదుల సంఖ్యలో గూగుల్ ప్రొడక్ట్స్ అందుబాటులోకి వచ్చాయన్నారు. రోజుకి కోట్లాది మందికి వీటి సేవలు ఉపయోగించు కుంటున్నారని చెప్పారు. ఈ క్రమంలో వచ్చిన క్రోమ్, యూట్యూబ్ జూన సముపార్జనకు శక్తిమంతమైన వేదికలుగా మారాయని తెలిపారు. టెక్నాలజీ రంగంలో గూగుల్ క్లౌడ్ సృష్టించిన సంచలనాన్ని వివరించారు. అయితే, ఈ 25 ఏళ్ల ప్రయాణంలో అనేక ఆటుపోట్లూ ఎదుర్కొన్నట్లు తెలిపారు. తాము చేపట్టిన ప్రతి ప్రాజెక్ట్ సక్సెస్ కాలేదని వెల్లడించారు. అందుకు గూగుల్ వేవ్‌ను ఉదాహరణగా చెప్పారు.

ఈ ప్రయాణంలో ప్రతిదశలో తమ భవిష్యత్‌పై కఠినమైన ప్రశ్నలు ఎదురయ్యేవని సుందర్ తెలిపారు. 2000లో అసలు ఒక వెబ్ బ్రౌజర్‌గా ఎన్నాళ్లు మన్నగలమనే ప్రశ్న ఉత్పన్నమైందన్నారు. 2010లో మొబైల్ కంప్యూటింగ్‌కు అనుగుణంగా సెర్చ్‌ను మార్చగలమా అనే అనుమానాలు తలెత్తాయని తెలిపారు. కానీ, ప్రతిసారీ బలమైన సమాధానాలు, పరిష్కారాలతో యాజర్ల ముందుకు వచ్చినట్టు వివరించారు.

అసాధ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే:

అసాధ్యం అనే పదాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లే ఇతరులెవరూ పరిష్కరించలేని అనేక సమస్యల్ని తాము చేయగలిగామని సుందర్ తెలిపారు. అందుకు ఆండ్రాయిడ్ రూపంలో ప్రతి ఒక్కరి జేబులో కంప్యూటర్‌ను పెట్టడమే నిదర్శనమని పేర్కొన్నారు. తద్వారా ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ సేవల్ని చేరువ చేశామన్నారు. గూగుల్ పిక్సెల్ ద్వారా మెషీన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలను యూజర్ల దగ్గరకు తీసుకెళ్ల గలుగుతున్నామన్నారు. ఇలా ఏఐ, న్యూరల్ నెట్‌వర్క్స్, డీప్‌మైండ్, టీపీయూ వంటి అత్యాధునిక సాధనాలు అందుబాటులోకి తీసుకు రావడంలో గూగుల్ ముందుందని తెలిపారు.

తొలి నుంచీ బాధ్యతతో:

అనేక రకాల ప్రొడక్ట్‌లను తీసుకురావడం ఒక సవాలైతే యూజర్ల విశ్వాసాన్ని పొందడం అత్యంత ప్రధానమైన విషయమని సుందర్ తెలిపారు. ఈ క్రమంలోనే గూగుల్ మొదటి నుంచీ సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి సమాచారం, గోప్యతకు భద్రత కల్పించడాన్ని ప్రాధాన్యంగా ఎంచుకున్నామన్నారు. అలాగే, కృత్రిమ మేధ రూపంలో వస్తున్న మరో సాంకేతిక విప్లవానికి ఆరంభంలో ఉన్నామని పిచాయ్ తెలిపారు. వీలైనంత మంది జీవితాలను మెరుగుపర్చే ఉత్పత్తులను అభివృద్ధి చేయాలంటూ 2004లో గూగుల్ వ్యవస్థాపకులు నిర్దేశించిన లక్ష్యాన్నే మళ్లీ పునఃనిర్వచించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏఐని ప్రతి ఒక్కరికీ మరింత సహాయకారిగా మార్చడం, దానిని బాధ్యతాయుతంగా అమలు చేయడంమే రాబోయే 10 సంవత్సరాలు ఆపై మన లక్ష్యమని పిచాయ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎదురయ్యే ప్రతి ప్రశ్న దాని సమాధానం కోసం చేసే శోధనే రాబోయే 25 సంవత్సరాలలో అసాధారణ సాంకేతిక పురోగతిని అందిస్తుందని పిచాయ్ తెలిపారు.

ఇవి ఫైబర్ ఫుడ్స్

మనం తినే ఆహారాలు మన ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అందువల్ల, మనం తినే ఆహారం గురించి జాగ్రత్త ఉండటం చాలా ముఖ్యం. మాక్రోన్యూట్రియంట్స్ మీరు సరిగ్గా పనిచేయడానికి, శక్తిని సృష్టించడానికి మరియు వ్యాధులను నివారించడానికి మీ శరీరాన్ని తినడానికి అవసరమైన ఆహారాలు. అవి కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్ మరియు ఫైబర్ కలిగి ఉంటాయి. అవన్నీ అవసరమయ్యేప్పటికీ, ఫైబర్ మీకు అవసరమైన ముఖ్యమైన మాక్రోనెనుట్రియేట్లలో ఒకటిగా చెప్పబడింది.

అన్నింటికంటే, మీ గట్ ఆరోగ్యాన్ని ఒకే సమయంలో ఉంచడానికి మరియు అదే సమయంలో ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడంలో ఇది ఒక గొప్ప మార్గం. అలాగే, ఫైబర్ -రిచ్ ఫుడ్స్ మీకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ వ్యాసంలో, అవి ఏ ఆహారాలు మరియు ప్రయోజనాలు అని మీరు తెలుసుకోవచ్చు.

రోజుకు ఎంత ఫైబర్ తినాలి?

యుఎస్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ప్రకారం 19 మరియు 30 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలకు ప్రతిరోజూ కనీసం 25-30 గ్రాముల ఫైబర్ అవసరం. ఈ అవసరమైన పరిమాణాన్ని పొందడానికి, మీరు మీ రెగ్యులర్ డైట్‌లో వివిధ కూరగాయలు, పండ్లు, కాయలు మరియు విత్తనాలను జోడించాలి. మీ రోజువారీ అవసరాలను తీర్చగల మరియు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచే అధిక ఫైబర్ ఉన్న కొన్ని ఆహారాన్ని మీరు తీసుకోవడం చాలా ముఖ్యం.

ఫైబర్ ఆరోగ్య ప్రయోజనాలు

వ్యాయామంతో ఆరోగ్యకరమైన శరీరాన్ని పొందడానికి, మీరు సరైన ఫైబర్ - రిచ్ డైట్‌ను అనుసరించాలి. ఫైబర్ ఆహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది, బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది, మలబద్ధకంతో పోరాడుతుంది, గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు మీకు చాలా ప్రయోజనాలను అందిస్తుంది. మీ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే మంచి ఫైబర్ ఆహారాన్ని తీసుకోవడం మర్చిపోవద్దు.

ఆపిల్: మీరు ప్రతిరోజూ ఆపిల్ తింటే, మీరు వైద్యుడిని కలవకుండా ఉండవచ్చు. ఆపిల్ తినడానికి రుచికరమైనది కాదు, దీనికి చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అధిక ఫైబర్ కారణంగా, బరువు తగ్గడం, జీర్ణ ఆరోగ్యం మరియు గుండె ఆరోగ్యంతో సహా వాటికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. మీడియం సైజ్ ఆపిల్‌లో 4.4 గ్రాముల ఫైబర్ మరియు 100 గ్రాముల ఆపిల్‌లో 2.4 గ్రాముల ఫైబర్ ఉంది.

అవోకాడో: అవోకాడో విటమిన్ సి, మెగ్నీషియం మరియు అనేక పోషకాలతో కూడిన చాలా ఆరోగ్యకరమైన పండు. ఈ పండులో కార్బోహైడ్రేట్లు మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. ఇందులో 100 గ్రాములకు 6.7 గ్రాముల ఫైబర్ లేదా ఒక కప్పు అవోకాడోలో 10 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీ చర్మం, జుట్టు మరియు శరీర అదుపుతాలను చేస్తుంది.

రాస్పబెర్రీ: రాస్పబెర్రీ అద్భుతకరమైన రుచి యొక్క అదనపు ప్రయోజనాలతో చాలా పోషకమైనది. ఇందులో విటమిన్ సి మరియు మాంగనీస్ పోషకాలు ఉన్నాయి. ఒక కప్పు కోరిందకాయలలో 8 గ్రాముల ఫైబర్ లేదా 100 గ్రాములకు 6.5 గ్రాములు ఉంటాయి. అలాగే, ఇవి మీకు పొటాషియంను అందిస్తాయి. ఇది హృదయనాళ పనితీరుకు చాలా అవసరం మరియు రక్తపోటును తగ్గిస్తుంది. రాస్పబెర్రీలోని ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు స్ట్రోక్ మరియు గుండె జబ్బులను నివారించడంలో సహాయపడతాయి. రాస్పబెర్రీ ఆరోగ్యకరమైన ఎముకలు మరియు రక్తంలో చక్కెరను సాధారణీకరించడానికి సహాయపడుతుంది.

జామ కాయ: జామకాయలో విటమిన్-సితో పాటు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటిని పెంచడంతో పాటు దయాబెటిస్ వారికి చాలా ఆరోగ్యకరమైనది.

పప్పులు : పప్పులు చౌక ధరలకు సులభంగా లభిస్తాయి. కూరగాయలు మరియు సూప్‌లతో సహా అనేక విధాలుగా వీటిని తయారు చేయవచ్చు. కాయధాన్యాలు పోషకాలు మరియు ప్రోటీన్లతో సమృద్ధిగా ఉంటాయి. కాయధాన్యాలు సూప్ చాలా మంది వ్యాయామం ఔత్సాహికులకు చాలా ఇష్టమైనది. ఒక కప్పు వండిన కాయధాన్యాలు 100 గ్రాములకు 13.1 గ్రా లేదా 7.3 గ్రాముల ఫైబర్ కలిగి ఉంటాయి.

బఠానీలు : బఠానీలు ఎండిన మరియు ఒలిచిన విత్తనాలతో తయారు చేయబడతాయి. వీటిని రకరకాలుగా ఉడికించాలి. ఫైబర్ కంటెంట్ పరంగా, వండిన బఠానీలలో 16.3 గ్రాముల ఫైబర్ లేదా 100 గ్రాములకు 8.3 గ్రాముల ఫైబర్ అధికంగా ఉంటుంది. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి మరియు ఎక్కువగా తినకుండా నిరోధించడానికి ఫైబర్ అధికంగా ఉన్న ఈ ఆహారాన్ని జోడించండి.

లవంగాలలో తేనె కలిపి తీసుకుంటే!

లవంగాలలో తేనె కలిపి తీసుకుంటే మీ శరీరానికి ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో తెలుసా? శతాబ్దాలుగా మన సాంప్రదాయ వైద్యంలో తేనెను ఉపయోగిస్తున్నారు. ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్న తేనెను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

శతాబ్దాలుగా మన సాంప్రదాయ వైద్యంలో తేనెను ఉపయోగిస్తున్నారు. ఔషధ గుణాలు సమృద్ధిగా ఉన్న తేనెను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, మీరు ఎప్పుడైనా లవంగాలతో తేనెను సేవించారా? తేనె మరియు లవంగాలను కలిపి తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని భావిస్తారు.

తేనెలాగే లవంగాల్లోనూ ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. తేనె మరియు లవంగాలను కలిపి తింటే అనేక అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి. మీరు తేనె మరియు లవంగాలను కలిపి తినడానికి కొన్ని ప్రధాన కారణాలు ఇక్కడ ఉన్నాయి.

జలుబు, జ్వరాన్ని నయం చేస్తుంది : లవంగాలు మరియు తేనె కలిసి సహజ దగ్గు సిరప్‌గా పనిచేస్తాయి మరియు వాటి యాంటీ వైరల్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాల వల్ల దగ్గు మరియు జలుబులను నయం చేయడంలో సహాయపడతాయి.

బరువు తగ్గడంలో సహాయపడుతుంది: త్వరగా బరువు తగ్గాలంటే తేనె, లవంగాలు కలుపుకుని తినాలి. ఇది జీవక్రియను పెంచుతుందని చెబుతారు, కాబట్టి మీరు బరువు తగ్గడానికి ప్రతిరోజూ ఉదయం తాగవచ్చు.

కంటిచుక్కల నయం చేస్తుంది: లవంగాలు మరియు తేనె సాంప్రదాయకంగా నోటి పూతల చికిత్సకు ఉపయోగిస్తారు. లవంగాల పొడిని తేనె, పసుపు కలిపి పేస్టులా చేసి పుండ్ల మీద రాయాలి.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: తేనె మరియు లవంగాలలో యాంటీ-ఆక్సిడెంట్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి, కాబట్టి తేనె మరియు లవంగాలను కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది.

కాలేయానికి మంచిది: తేనె మరియు లవంగాలు తీసుకోవడం కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తారు. ఈ కలయికను తీసుకోవడం వల్ల కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయ పడుతుంది, ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది మరియు కాలేయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

గొంతు ఆరోగ్యానికి మంచిది: గొంతునొప్పి, గొంతునొప్పి వంటి సమస్యలున్నప్పుడు లవంగాలు, తేనెల మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. లవంగాలు మరియు తేనెలో యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి నొప్పి మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి.

ఉసిరికాయతో సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయా?

చిన్నగా కనిపించి ఉసిరికాయలో బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఉసిరికాయలో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఉసిరికాయను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎందుకంటే ఉసిరిలో విటమిన్ సితో పాటు కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఉసిరికాయను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కానీ ఉసిరిని అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అందుకే ఉసిరిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలని సూచిస్తున్నారు.

ఉసిరికాయను తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఉసిరికాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వైరస్, బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. మీరు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నట్లయితే.. ఉసిరి ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే ఉసిరికాయలో యాంటీవెయిల్ గెయిన్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు పెరగడాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

ఉసిరికాయ తినడం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఉసిరికాయలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు.. గుండె సంబంధిత వ్యాధుల ప్రమదాన్ని తగ్గిస్తుంది. ఇది డయాబెటిక్ పేషెంట్లకు కూడా మేలు చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. ఉసిరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీనిని తినడం వలన జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు తొలగిపోతాయి. ఆహారంలో ఉసిరిని తీసుకోవడం వలన చర్మం ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. ఉసిరికాయ తినడం వలన జుట్టుకు కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఉసిరిలోని మూలకాలు జట్టు ఒత్తుగా, దృఢంగా తయారు అవుతుంది. దాంతో పాటు జుట్టు రాలే సమస్య కూడా తగ్గుతుంది.

ఉసిరితో ఈ సమస్యలు కూడా?

అయితే, ఉసిరికాయ తినడం వలన ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో అంతే స్థాయిలో సమస్యలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా కొందరు వ్యక్తులు ఉసిరికాయను తినకడూదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. రక్తపాటుతో బాధపడుతున్న రోగులు ఉసిరిని అధికంగా వాడకూడదు. అలాగే, మధుమేహం మందులు తీసుకునే వ్యక్తులు కూడా ఉసిరిని ఎక్కువగా తినకూడదు. కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నట్లయితే ఉసిరిని ఎక్కువగా తీసుకోవడం మానేయాలి. ఉసిరిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మలబద్ధకం, అసిడిటీ సమస్యలు వస్తాయి.

స్ట్రాబెర్రీతో ఉపయోగాలు

స్ట్రాబెర్రిని అందరు అమితంగా ఇష్టపడుతుంటారు. దీనిని తినేందుకు చాలా మంది ఆసక్తి చూపుతుంది. చూడగానే తినాలనిపించేలా ఉంటుంది. మనలో చాలా మంది దాని తీపి, పుల్లని రుచికి ఆకర్షితులవుతారు. ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు ఇందులో ఉన్నాయి. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించడంలో ఈ పండు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే ఈ రోజుల్లో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు చాలా మంది పెరిగిపోతున్నారు. ప్రస్తుత జనరేషన్‌లో యుక్తవయస్సు ఉన్న వారి నుంచి వృద్ధుల వరకు గుండెపోటు సమస్యలు అధికంగా అవుతున్నాయి. అయితే చిన్న వయస్సులోనే గుండెకు సంబంధిత వ్యాధులు తలెత్తడం ఆందోళన కలిగిస్తుంది. అయితే స్ట్రాబెర్రీతో ఎన్ని ప్రయోజనాలు అందిస్తుంది.

ఈ పండులో ఉండే పోషకాలు ఏవంటే :

ఇందులో విటమిన్-C ఎక్కువగానే ఉంటుంది. తేకకుండా యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు అధిక సంఖ్యలో ఉండటం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి శరీరంలోని అనేక సమస్యలను దూరం చేయడంలో ప్రభావవంతంగా ఉంటాయి. ఇది గుండె జబ్బుల సమస్యల నుంచి గట్టెక్కిస్తుంది.

స్ట్రాబెర్రితో అద్భుతమైన ప్రయోజనాలు ఏవంటే :

1. క్యాన్సర్ చికిత్స, క్యాన్సర్ నివారణ లక్షణాలు స్ట్రాబెర్రిలలో ఉన్నాయి. ఇది క్యాన్సర్‌ను నిరోధించడంలో మీకు సహాయ పడుతుంది.

2. దంతాలపై ఉండే పసుపు పొరను తొలగించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దానిలో ఎంజైములు ఏర్పడకుండా చేస్తుంది.

3. ఇందులో పొటాషియం అనేది అధిక సంఖ్యలో ఉంటుంది. ఇది రక్తపాటును నియంత్రించడంలో సహాయపడుతుంది.

4. స్ట్రాబెర్రిలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో పాలీఫెనాల్స్ సమ్మేళనం పుష్కలంగా ఉంటుంది. ఈ సమ్మేళనాలు మీ గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావ వంతంగా ఉంటాయి.

5. స్ట్రాబెర్రీలో ఫైబర్‌తో పాటు అనేక విధాలుగా పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో మంచి మొత్తంలో నీరు కూడా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

స్ట్రాబెర్రిలను ఎలా తినాలి?

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం స్ట్రాబెర్రిలను సలాడ్ లేదా పెరుగుతో కలిపి తినవచ్చు. ఇది కాకుండా వాటిని అల్పాహారం సమయంలో కార్న్‌ఫ్లేక్స్ లేదా ఓట్స్‌లో కూడా చేర్చవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు ఈ పండును నేరుగా తినవచ్చు. కొంతమంది షేక్స్ లేదా స్మూతీస్ తయారు చేసి తింటారు. అయితే దీనిని తయారు చేయడంలో చక్కెర కలిపితే, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపాటు, అలాగే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని సూచిస్తున్నారు.

బ్లాక్ హెడ్స్ కు టమాటా ట్రీట్మెంట్

చాలా మంది ముఖంపై బ్లాక్ హెడ్స్ సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ముక్కు, బుగ్గలు, కంటి కింద భాగం, నుదురు, గడ్డం వంటి భాగాల్లో ఈ బ్లాక్ హెడ్స్ వస్తూంటాయి. జిడ్డు చర్మం ఉన్న వారిలో ఈ సమస్య మరింత వేధిస్తుంది. చర్మంపై దస్స్, మురికి, మృత కణాలు పేరుకుపోతాయి. వీటిని ముఖంపై సరిగ్గా క్లీన్ చేసుకోకపోతే బ్లాక్‌హెడ్స్‌లా తయారవుతాయి. బ్లాక్ హెడ్స్ వల్ల ఎలాంటి హాని జరగదు కానీ వీటి వల్ల ముఖం అందవిహీనంగా కనిపిస్తుంది. అయితే వీటిని తొలగించుకోవడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ ఉంటారు.

దీంతో బ్యూటీ పార్లర్‌లకు క్యూ కడుతూ ఉంటారు. స్క్రబర్, ఫేస్ క్లీన్ అప్, ఫ్రెష్ప్ వంటివి చేయించుకుంటారు. అయితే ఇవన్నీ ఖర్చుతో కూడుకున్నవి. ఎలాంటి ఖర్చు లేకుండా ఇంట్లో దొరికే వాటితో చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే.. ఈజిగా బ్లాక్ హెడ్స్‌ని తొలగించుకో వచ్చు. దీంతో డబ్బు కూడా ఆదా అవుతుంది. బ్లాక్ హెడ్స్ తొలగించుకునేందుకు ఈ చిట్కా మీకు బాగా హెల్ప్ చేస్తుంది. కేవలం తక్కువ పదార్థాలతో తక్కువ సమయంలోనే బ్లాక్‌హెడ్స్‌ని తొలగించుకోవచ్చు. మరి అవేంటి? వాటితో ఎలా బ్లాక్‌హెడ్స్‌ని తొలగించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఈ స్క్రబ్ కి కావాల్సిన పదార్థాలు:

టమాటా,పంచదార. ఎలా ఉపయోగించాలి:

ఒక టమాటాను అడ్డంగా కట్ చేసుకుని పక్కన పెట్టుకోండి. ఇప్పుడు ఓ చిన్న గిన్నెలో ఒక స్పూన్ పంచదారను తీసుకోండి. ఇప్పుడు ఆ టమాటా ముక్కను పంచదారలో అద్ది బ్లాక్ హెడ్స్ ఉన్న చోట రుద్దాలి. ఇలా నిమిషం పాటు చేయాలి. ఆ తర్వాత ఐదు నిమిషాల పాటు బాగా ఆరనివ్వాలి. తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రెండు రోజులకు ఓ సారి చేస్తూ ఉంటే బ్లాక్ హెడ్స్ ను ఈజిగా తొలగించుకోవచ్చు. టమాటా డీ టానింగ్ కోసం బాగా పనిచేస్తుంది. పంచదార లేకుండా కేవలం సగం కోసిన టమాటాతో ముఖంపై రుద్ది పావుగంట తరువాత నీటితో కడిగితే ఫేస్ మొత్తం అందంగా కనిపిస్తుంది.

వర్షాకాలంలో విటమిన్ - డిని ఎలా తీసుకోవాలి!

మనకు అవసరమయ్యే విటమిన్స్‌లో విటమిన్ డి కూడా ఒకటి. ఈ విటమిన్ శరీరంలో ముఖ్యమైన పనులను చేస్తూ ఉంటుంది. నరాలను, కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, శరీరంలో ఇమ్యూనిటీని పెంచడంలో, ముఖ్యంగా ఎముకలు దృఢంగా, ఎముకలకు సంబంధించి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంచడంలో విటమిన్ డి ముఖ్య పాత్ర పోషిస్తుంది. మన బాడీలో విటమిన్ డి సరైన మోతాదులో ఉంచాలి లేదంటే అనారోగ్య సమస్యల బారిన పడక తప్పదు. ఉదయాన్నే ఎండలో ఉండటం లేదా ఇంటి పనులు చేయడం వల్ల మనకు కావాల్సిన విటమిన్ డి వస్తుంది.

అయితే ప్రస్తుతం ఇప్పుడున్న వర్షా కాలంలో మాత్రం సూర్య రశ్మి రాదు. అసలు ఎండనే పడదు. దీంతో సూర్యరశ్మి మన శరీరంపై నేరుగా పడదు. దీంతో మనకు విటమిన్ డి లోపం తలెత్తే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మరి విటమిన్ డి లోపాన్ని భర్తీ చేయాలంటే వివిధ రకాలైన ఆహార పదార్థాలు తీసుకోవాలి. సాధారణంగా వయసును బట్టి ప్రతి ఒక్కరికి ప్రతిరోజూ 10 నుంచి 20 మైక్రో గ్రాముల విటమిన్ డి అవసరం అవుతుంది. కాబట్టి రెయినీ సీజన్‌లో విటమిన్ డి ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలి.

పాలు, గుడ్డు, చేపలు, నారింజ పండ్లు, తృణ ధాన్యాలు, పుట్ట గొడుగులు (మష్రూమ్) వంటివి తీసుకుంటూ ఉండాలి. ఒక వేళ ఈ ఆహార పదార్థాలు తీసుకోని వారు విటమిన్ డీ లోపం తలెత్తకుండా సప్లిమెంట్స్ తీసుకోవాలి. అయితే చాలా మంది అవసరం లేకపోయినా కూడా వీటిని తీసుకుంటూ ఉంటారు. దీంతో ఇది ప్రమాదానికి దారి తీయవచ్చు.

ఎందుకంటే విటమిన్ డీ ఎక్కువైనా కూడా బాడీలో పలు వ్యాధులు, రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. బాడీలో విటమిన్ డి ఎక్కువగా ఉంటే విరోచనాలు, బలహీనత, వికారం, వాంతులు, కిడ్నీలో రాళ్లు పడటం, మూత్ర విసర్జన వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి విటమిన్ డి సప్లిమెంట్స్ తగిన మోతాదులో మాత్రమే తీసుకోవాలి. విటమిన్ డి మోతాదు శరీరంలో ఎక్కువగా లేదా తక్కువగా ఉందో లేదో తెలుసుకోవాలంటే బ్లడ్ టెస్టులు చేసుకోవాలి. దీంతో అవసరమైనతే వైద్యుల్ని సంప్రదించి తీసుకోవడం మేలు.

క్రీమ్ బిస్కెట్స్ తింటున్నారా ?

క్రీమ్ బిస్కెట్లలో కొవ్వు, కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఈ కారణంగా వీటిని తింటే బరువు పెరుగుతారు. అంతేకాకుండా రక్తంలో షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.

క్రీమ్ బిస్కెట్ల కారణంగా బరువు పెరగడంతో పాటు శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ కూడా పెరుగుతాయి. ఫలితంగా గుండెపోటు, రక్తపోటు సంభవించే అవకాశం పెరుగుతుంది.

క్రీమ్ బిస్కెట్ల నిల్వ కోసం వీటి తయారీలో బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీయానిసోల్, బ్యూటిలేటెడ్ హైడ్రాక్సీటోల్యూన్ అనే రెండు పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి మానవ శరీరానికి చాలా హానికరం.

అలాగే ఉప్పుగా ఉండే క్రీమ్ బిస్కెట్లను తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయి. ఇంకా ఇందులోని సోడియం కార్బొనేట్ బీపీ సమస్యలకు దారితీస్తుంది.

బిస్కెట్లను ప్రాథమికంగా పిండితో తయారు చేస్తారు. ముఖ్యంగా మైదాతో తయారు చేసే క్రీమ్ బిస్కెట్లలో కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే పదార్థాలను తీసుకోవడం వల్ల గుండెలో మంట, డయాబెటిస్ సమస్యలు ఎదురవుతాయి.

బ్రిటన్ రెండో అతిపెద్ద నగర పాలక సంస్థ దివాలా

ఐరోపాలోనే అతిపెద్ద స్థానిక స్వపరిపాలన సంస్థ అయిన బర్మింగ్ హామ్ సిటీ కౌన్సిల్ దివాలా నోటీసు దాఖలు చేసింది. ఇది బ్రిటన్‌లో రెండో అతిపెద్ద నగరం.

ప్రపంచంలోని అతి సంపన్న దేశాల్లో ఒకటైన బ్రిటన్ ఇప్పుడు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతోంది. తాజాగా మంగళవారం బ్రిటన్‌లోని రెండో అతిపెద్ద నగరమైన బర్మింగహామ్ సిటీ కౌన్సిల్ దివాలా తీసినట్లు ప్రకటించింది. దీని ఆదాయం సుమారు 4.3 బిలియన్ డాలర్లు. ఇది ఐరోపాలోనే అతిపెద్ద స్థానిక స్వపరిపాలన సంస్థ. ఇప్పుడు దివాలా తీయడంతో అత్యవసరం కాని అన్ని ఖర్చులను నిలిపివేస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొంది.

ఈ నగరం సమాన వేతన క్లెయిమ్‌లు దాదాపు 956 మిలియన్ డాలర్లకు చేరుకోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది. దాదాపు 10 లక్షల మందికి సేవలు అందించే బర్మింగ్‌హామ్ సిటీ కౌన్సిల్ మంగళవారం సెక్షన్ 114 నోటీస్‌ను ఫైల్ చేసింది. లోకల్ గవర్నమెంట్ అసోసియేషన్ అదనపు సాయం అందించాలని సిటీ కౌన్సిలర్లు జాన్ కాటన్, షెరన్ థాంప్సన్‌లు కోరారు. 2023-24కు దాదాపు 109 మిలియన్ డాలర్లు అవసరం దీనికి ఉంది. తమకు అందాల్సిన 1.25 బిలియన్ డాలర్ల నిధులను కన్జర్వేటివ్ ప్రభుత్వం లాక్కొందని థాంప్సన్ ఆరోపించారు.

ఐటీ సిస్టమ్‌లో సమస్యలు కూడా బర్మింగ్‌హామ్ సిటీ కౌన్సిల్ ఆర్థిక దుస్థితిని మరింత ఎగదోశాయి. మే నెలలో ఒరాకిల్ ఈఆర్ఆర్ సిస్టమ్‌కు 100 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది. తొలుత అంచనా వేసిన దాని కంటే ఇది దాదాపు నాలుగు రెట్లు అదనం.

పరిస్థితిపై బ్రిటన్ ప్రధాని కార్యాలయమైన 10 డౌనింగ్ స్ట్రీట్ స్పందించింది. తమకు ఆక్కడి ఆర్థిక సమస్యలు తెలుసని పేర్కొంది. అక్కడి ప్రజల విషయంలో ఆందోళన వ్యక్తం చేసింది. అదనంగా తాము సాయం అందిస్తామని ప్రధాని అధికారిక ప్రతినిధి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా పన్ను చెల్లింపుదారుల సొమ్ము నుంచి వచ్చే బడ్జెట్‌ను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే అదీప్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం భరణికంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 25 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సచివాలయం భవనాన్ని బుధవారం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పెదిశెట్ల పూజశేఖర్ జన్మదిన వేడుకల్లో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను కట్ చేసి శేఖర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల కొరకు ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ప్రజల ఇబ్బందులను తెలుసుకొని, వాలంటరీ వ్యవస్థ ద్వారా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారని అన్నారు. శేఖర్ నా తమ్ముడు లాంటివాడని, భరణికం పంచాయితీని అభివృద్ధి బాటలో ఉంచాడని అన్నారు. గడపగడపకి కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రయత్నాలు చేపడుతున్నామని అన్నారు. వైకాపా ప్రభుత్వం నిరుపేద ప్రభుత్వమని, పార్టీలకతీతంగా పలు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజలందరి మన్ననలు పొందుతున్నామని అన్నారు. శేఖర్ మాట్లాడుతూ భరణికం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ఈరోజు నేను ఆర్థికంగా నిలబడ్డాను అంటే దానికి కారణం తాతయ్య పాలరాజు అని, నాకు రాజకీయంగా ఓనమాలు దిద్దింది అన్నయ్య అదీప్ రాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాస్, జడ్పిటిసి ఏఎస్ రాజు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, నదియా, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, పరవాడ ఉపసర్పంచ్ బందారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ రావు, ఎమ్మార్వో కనకరావు, ఎంపీడీవో హేమ సుందర్ రావ్, పంచాయితీ రాజ్ ఏఈ గండి రామారావు, హౌసింగ్ ఏఈ రెడ్డి, ఏవో చంద్రావతి, ఏపీఎం కనకమ్మ , పంచాయితీ కార్యదర్శి , ఇతర అధికారులు, సచివాలయం, వాలంటీర్లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని భద్రత బృందం ఎస్పీజీ చీఫ్ కన్నుమూత

దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ భద్రతను పర్యవేక్షించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ డైరెక్టర్ అరుణ్ కుమార్ సిన్హా కన్నుమూశారు. 61 ఏళ్ల సిన్హా, గత కొన్ని నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల ఆయన ఆరోగ్యం క్షీణించడంతో గురుగ్రామ్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు.

కేరళ కేడర్ నుంచి 1987 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన సిన్హా 2016లో ఎస్పీజీ చీఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు పొడగించారు. గతంలో ఆయన కేరళ పోలీసు విభాగంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తిరువనంతపురంలో డీసీపీ కమిషనర్, రేంజ్ ఐజి, ఇంటెలిజెన్స్ ఐజి, అడ్మినిస్ట్రేషన్ ఐజిగా పనిచేశారు.

1984లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో ప్రధానులు, వారి కుటుంబాల భద్రత కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆనాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే 1985లో ఎస్పీజీ ఏర్పాటైంది. ప్రస్తుత, మాజీ ప్రధానులు, వారి సమీప కుటుంబసభ్యుల భద్రతను ఈ బృందం పర్యవేక్షించేది. ఆ తర్వాత దీనిలో మార్పులు చేశారు. ప్రస్తుతం కేవలం పదవిలో ఉన్న ప్రధాని, ఆయన కుటుంబసభ్యులకు మాత్రమే ఈ భద్రత లభిస్తుంది.

గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఐటిడిఎ పిఓ

అరకులోయ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ పర్యటన ఏర్పాట్లను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పరిశీలించారు. మంగళవారం అరకువేలి మండలంలో పర్యటించి గవర్నర్ పర్యటించనున్న సందర్శన స్థలాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన అరకు చేరుకొని పద్మాపురం గార్డెన్ ట్రీ క్యాస్టిలను సందర్శిస్తారు. అక్కడ నుండి మ్యూజియమును సందర్శిస్తారు. అనంతరం సుంకరమెట్ట కాఫీ ప్లాంటేషన్ తిలకిస్తారు. ఆ తరువాత పెద్దలబుడు గిరి గ్రామదర్శినిని సందర్శిస్తారని చెప్పారు. అధికారులు సమన్వయంతో పనిచేసి గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో నాగేష్, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ వేణుగోపాల్, డిఈ సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఎ.మురళి, మ్యూజియం క్యూరేటర్ ఎన్. మురళి, పద్మాపురం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు

లండన్: భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్‌కు మేలు చేసేదైతే ఒప్పందానికి అంగీకరిస్తామని మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో తెలిపారు. భారత్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో జరగనున్న జి20 శిఖరాగ్ర సదస్సుకు సునాక్ రానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని హోదాలో ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి.

వాణిజ్య ఒప్పందంపై భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయని కేబినెట్‌కు సునాక్ వివరించారు. ఇప్పటికే 12 దఫాలు చర్చలు జరిగినట్లు తెలిపారు. బ్రిటన్‌కు భారత్ విదేయులేని భాగస్వామి అని అన్నారు. అర్థిక సవాళ్లతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు భారత్ పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత్‌తో అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అయితే, యూరప్ యూనికు మేలు చేసే వాణిజ్య ఒప్పందానికి మాత్రమే తాము అంగీకరిస్తామని స్పష్టం చేశారు.

యూకే బిజినెస్, ట్రేడ్ సెక్రటరీ కెమి బడెనోచ్ ఇటీవలే భారత పర్యటన ముగించుకొని బ్రిటన్‌కు వెళ్లారు. ఇక్కడ ఆమె భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. వాటి విశేషాలను ఆమె తాజాగా సునాక్ సమక్షంలో అక్కడి కేబినెట్‌కు వివరించారు. భారత్ ఇప్పటికే బ్రిటన్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని తెలిపారు. ఇరు దేశాల మధ్య ఏటా 36 బిలియన్ జీబీపీలు విలువ చేసే వ్యాపార సంబంధాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.

భారత్‌తో వాణిజ్య, రక్షణ, సాంకేతిక రంగంలో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని సునాక్ అభిప్రాయపడ్డారు. ఇది రానున్న దశాబ్దాల్లో బ్రిటన్ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. భారత పర్యటనలో సునాక్ ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే, భారత్‌లో ఆయన పర్యటన పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. దిల్లీలోని హుమాయూన్ స్మారకాన్ని ఆయన తన సతీమణి అక్షతా మూర్తితో కలిసి సందర్శించే అవకాశం ఉన్నట్లు బ్రిటన్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకున్న డా॥ జొన్నకూటి

తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్): వజ్ర భారతి మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన డా॥ జొన్నకూటి ప్రమోద్ కుమార్, ఫిలంత్రోఫిక్ సొసైటీ అధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో మెరిటోరియస్ టీచర్ 2023 అవార్డ్ తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం చేతుల మీదుగా అందుకున్నారు. రాజమండ్రిలోని ఎల్ ఐ సి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను అవార్డ్‌లతో సన్మానించారు. ప్రమోద్ తాళ్లపూడిలోని శ్రీ విజేత హై స్కూల్‌లో గత 16 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరు ఉపాధ్యాయునిగా, కవిగా, రచయితగా, సామాజిక సేవా కార్యకర్తగా పలు అవార్డులు అందుకున్నారు. ప్రమోద్ బెస్ట్ టీచర్ అవార్డ్ అందుకున్న సందర్భంగా మిత్రులు, తోటి ఉపాధ్యాయులు, ప్రెస్ క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.

సేవ పేరిట రూ.కోట్లు కొల్లగొట్టి మూడేళ్లుగా పరారీలో ఉన్న మోసగాడి అరెస్టు

హైదరాబాద్: వ్యాపారం పేరుతో రూ.34.34 కోట్ల మేర టోపీ పెట్టి మూడేళ్లుగా తప్పించుకొని తిరుగుతున్న నిందితుడిని సీఐడీ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ మేరకు సీఐడీ అదనపు డీజీ మహేష్ భగవత్ ఒక ప్రకటన విడుదల చేశారు. తాళిక అధ్యాత్మిక గురువునని, సంఘసేవ చేస్తున్నానంటూ కొత్తపేట, అర్కేపురం ప్రాంతాలకు చెందిన ముద్దూరు ఉమాశంకర్ ప్రచారం చేసుకునేవాడు. 'అవర్ స్టేస్' పేరుతో నైట్ షెల్టర్లు, గోశాలలు, వృద్ధాశ్రమాలు నిర్మించి నిర్వహించడంతో పాటు పేద పిల్లలు చదువుకునేందుకు కూడా సాయం చేస్తున్నానంటూ చెప్పేవాడు. వ్యాపారం ద్వారా వచ్చిన ఆదాయంతోనే ఇదంతా చేస్తున్నానని నమ్మించేవాడు.

తన వ్యాపారంలో భాగస్వామ్యం ఇస్తానంటూ డబ్బు వసూలు చేయడం మొదలుపెట్టాడు. ఇలా 2006 నుంచి రూ.30 కోట్లకు పైగా డబ్బు వసూలు చేశాడు. ఇతని మోసాలపై ఆస్మాన్ ఘాట్, టీపీ టవర్ ప్రాంతానికి చెందిన సాధజన్ గిరీష్ ప్రసాద్ 2015లోనే చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే ఏడాది నవంబరు నెలలో హైదరాబాద్ సీఓఎస్‌తోపాటు చైతన్యపురి పోలీస్‌స్టేషన్లో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఈ మొత్తం కేసుల్లో ఉమాశంకర్ రూ.34.34 కోట్లు కొల్లగొట్టినట్లు తేలింది. తదనంతరం ఈ మూడు కేసులూ సీఐడీకి బదిలీ అయ్యాయి.

2020 నుంచి నిందితుడు ఉమాశంకర్ పరారీలో ఉండగా అతనిపై రెండు నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మహేష్‌భగవత్ ఆదేశాల మేరకు ఉమాశంకర్ ఆచూకీ తెలుసుకునేందుకు సీఐడీ ఎస్పీ రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. నిందితుడు కొంపల్లిలో ఉన్నట్లు గుర్తించిన అధికారులు అతడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

మూసీ నదిలో కొట్టుకొచ్చిన మహిళ మృతదేహం

అంబర్‌పేట: మూసీ నదిలో మహిళ మృతదేహం కొట్టుకొచ్చిన ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. మూసీ పరివాహక ప్రాంతంలో బుధవారం ఉదయం మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఆ మహిళను కవాడిగూడ డిఎన్‌నగర్‌కు చెందిన వెంకటేశ్ భార్య లక్ష్మి(55)గా గుర్తించారు. లక్ష్మి ఆచూకీ తెలియటం లేదని గత ఆదివారం ఆమె కుటుంబ సభ్యులు గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అయితే ఆమె మృతదేహం కుళ్లిన స్థితిలో మూసీ ఒడ్డున లభ్యమైంది. పోస్టుమార్టం అనంతరం లక్ష్మి మృతదేహాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారిణి గుత్తా జ్వాల పుట్టిన రోజు



గుత్తా జ్వాల ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారిణి. కేంద్ర ప్రభుత్వము 2011 ఆగస్టు 18న జ్వాలకు అర్జున అవార్డు ప్రకటించింది.

జ్వాల సెప్టెంబర్ 7, 1983న మహారాష్ట్ర లోని వార్ధాలో తెలుగు తండ్రి గుత్తా క్రాంతి, చైనా తల్లి ఎలెన్‌కి జన్మించింది. తాత చెంగ్ వార్ధాలోని సేవాగ్రాం ఆశ్రమములో మహాత్మా గాంధీ శిష్యుడు. గాంధీ ఆత్మకథ, రచనలను చైనా భాషలోనికి అనువదించాడు. భట్టిప్రోలు మండలం గుత్తావారిపాలెం జ్వాల పెద్దల స్వస్థలం. జ్వాల తాతయ్య గుత్తా సుబ్రహ్మణ్యం అభ్యుదయవాది, స్వాతంత్ర్యయోధుడు. ఏడుగురు అన్నదమ్ములో పెద్దవాడు సుబ్రహ్మణ్యం. చిన్నతనంలోనే సోదరులతో కలిసి వందే మాతరం నినాదాన్ని అందుకున్నారు. అగ్రహించిన నాటి బ్రిటిష్ పాలకులు ఈ కుటుంబాన్ని, వీరి బంధుగణాన్ని అరెస్టుచేసి జైలుకు పంపారు. ఉద్యమ బాటలో వీరి ఆస్తులు కరిగిపోయాయి. సుబ్రహ్మణ్యం పెదవాన్న, పెద్దమ్మ జైల్లోనే ప్రాణాలు విడిచారు. బయటపడ్డాక అప్పులతో కాలం గడుపుతుండగానే వారు కోరుకున్న స్వేచ్ఛాభారతం సిద్ధించింది. మిగిలిన కొద్దిపాటి ఆస్తులు అమ్ముకుని ఏడుగురు అన్నదమ్ముల కుటుంబాలు వలసబాట పట్టాయి. తమిళనాడుకు వెళ్లి పుష్పగిరి గ్రామంలో వ్యవసాయం ఆరంభించి పూలతోటలు సాగుచేశారు. సుబ్రహ్మణ్యం దంపతులకు అరుగురు సంతానం. అందులో క్రాంతి ఒకరు. ఈ కుటుంబానికి మహారాష్ట్రలోని సేవాగ్రామ్‌తో అనుబంధం ఏర్పడింది. మకాం అటు మార్చారు. గాంధీజీ బేసిక్ స్కూలును ఆరంభించారు. తర్వాత నెల్లూరు జిల్లా వాకాడు చేరారు. ఆ క్రమంలో వాకాడు, హైదరాబాద్‌లో ప్రాథమిక విద్య, ఇంటర్మీడియెట్ చదివిన క్రాంతి మహారాష్ట్ర వెళ్లి డిగ్రీ, రసాయన శాస్త్రంలో పీజీ చేశారు. అప్పుడే సేవాగ్రామ్ వచ్చిన చైనా యువతి ఎలెన్‌తో పరిచయం ప్రేమగా మారింది. వివాహబంధం ముడిపడ్డాక ఆమెకు భారత పౌరసత్వం వచ్చింది. ఆర్.బీ.ఐ ఉద్యోగిగా మహారాష్ట్రలో అయిదేళ్లు పనిచేసిన క్రాంతి, 1988లో బదిలీపై హైదరాబాద్ చేరుకున్నారు.

క్రాంతి, ఎలెన్ దంపతుల పెద్ద కుమార్తె జ్వాల. హైదరాబాద్ వచ్చే నాటికి ఆమెకు అయిదేళ్లు. బ్యాట్ చేతబట్టింది అప్పటినుంచే.

చదువు, బ్యాడ్మింటన్ సాధనతో పెరిగిన జ్వాల క్రమంగా జాతీయ స్థాయికి ఎదిగింది. సింగిల్స్‌తోపాటు డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ ఆరడం జ్వాల ప్రత్యేకత. ప్రపంచ పోటీల డబుల్స్‌లో కాంస్యం గెలుచుకున్న జ్వాల, కామన్వెల్త్ పోటీల్లో అదే విభాగంలో విజేతగా నిలిచింది.

గుత్తా జ్వాల 2005లో భారత్ బ్యాడ్మింటన్ ఆటగాడు చేతన్ ఆనంద్‌ను వివహం చేసుకుంది, పలు కారణాలతో 2011 లో ఆతనితో విడాకులు తీసుకుంది. హైదరాబాద్ మొయినాబాద్‌లో ఏప్రిల్ 22, 2021న తమిళ నటుడు విష్ణు విశాల్‌ను వివాహం చేసుకుంది.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

సుమిత్ర వచనాలు గ్రంథావిష్కరణ

విజయనగరం, (విశాఖ సమాచారమ్): జగద్గురు పీఠం సోదర బృందం విజయనగరం వారి ఆధ్వర్యంలో ఈరోజు సుప్త రూపకర్త యు వి ఏ ఎన్ రాజు రాసిన సుమిత్ర వచనాలు అనే గ్రంథాన్ని కంచర్ల పౌండేషన్ అధ్యక్షులు, ఆడిట్ అధికారి కంచర్ల రాజేశ్వరరావు ఆవిష్కరించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నెల్లిమర్ల మండలం బెక్కలి గ్రామంలో గురు బృందావనంలో గ్రంథావిష్కరణ జరిగింది. ఉత్సవాలలో భాగంగా శ్రీకృష్ణ పరమాత్మకు అభిషేకము, షోడశోపచార పూజ, హెూమము నిర్వహించారు. బి.చంద్రిక శైలజ, ఎం.నారాయణరావులు భక్తి సంకీర్తనలతో అలరించారు. వంశీకృష్ణ చేసిన వీణ నాదం స్రోత్రకులను మైమరిపించింది. ఈ కార్యక్రమంలో యుసిహెచ్బి వర్మ, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా కోశాధికారి ఎస్ గిరిజా ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకువేలి మండలం మాడగడ పంచాయతీ దానిరన్నికొర్ర కూడా గ్రామానికి జూన్ నెల పంపిణీ చేయవలసిన బియ్యాన్ని ఎం.డి.యు తన సొంత అవసరానికి వాడుకుని పంపిణీ చేయలేదు. విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు మాడగడ పంచాయతీ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు గ్రామస్తులు కలిసి తాసిల్దార్ కార్యాలయంలో ఆందోళన నిర్వహించారు. ఆందోళన ఫలితంగా స్పందించిన గొడౌన్ సూపరింటెండెంట్ దొన్ను తహశీల్దార్ చేణు గోపాల్ దానిరంగిని, కొర్రగుడ గ్రామానికి చెందిన 1050 కేజీల బియ్యాన్ని గ్రామంలో పంపిణీచేసారు.

1050 కేజీల బియ్యం సిపిఎం పార్టీ మాడగడ పంచాయతీ నాయకులు ఎస్. సత్యారావు , ఎస్.మహాదేవ్, సేల్స్ మెన్ పడాల బుద్దు సమక్షంలో దానిరంగిని గ్రామంలో పంపిణీ చేశారు.

ఎం.డి.యుల ద్వారా డోర్ టు డోర్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకొంది. ఎటువంటి రెస్పాన్సిబిలిటీ లేని ఎం.డి.యు.లతో బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం వలన ఆదివాసి గిరిజనులకు ఎటువంటి లాభం లేదు అని సిపిఎం పార్టీ నాయకులు అన్నారు. అనేకచోట్ల ఎం.డి.యు. పని సక్రమంగా లేదన్నారు. రెండు మూడు నెలల నుండి బియ్యం సరఫరా చేయలేదని వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎం.డి.యు.ల పై సంబంధించిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

ఎండియుల వ్యవస్థ వలన ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుంది. ఎండియుల తప్పిదము వలన ఆ పరిధిలో ఉన్న సేల్స్మేన్లపై భారం పడుతోంది. ఇటువంటి ఒత్తిడి పెరిగి వ్యవస్థకి చెడ్డ పేరు వస్తుంది. బియ్యం పంపిణీ విషయంలో తప్పు దోష పట్టిస్తున్న ఎండియుపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.సత్యారావు, ఎస్.మహాదేవ్, గోపాల్, సహదేవ్, జయం సేల్స్ మెన్ పడాల బుద్దు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతిలో పెరిగిన భక్తుల రద్దీ

తిరుపతి, (విశాఖ సమాచారమ్): తిరుమలకు బుధవారం భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారి దర్శనం కోసం 31 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 18 గంటలు, ప్రత్యేక దర్శనానికి 4 గంటల సమయం పట్టింది.

ఇదిలా ఉండగా సెప్టెంబర్ 5, మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 71,946. తలనీలాలు సమర్పించిన వాళ్ల సంఖ్య 30,294గా ఉంది. శ్రీవారి హుండీ ఆదాయం 4.51 కోట్లు వచ్చినట్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది.

ఈ ఏడాది అధిక మాసం సందర్భంగా సెప్టెంబరు 18 నుంచి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనుంది, 17వ తేదీన వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది.

18వ తేదీన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. అదే రోజు తిరుమలకు విచ్చేసిన ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

సెప్టెంబరు 22న గరుడసేవ, 23న స్వర్ణరథోత్సవం, 25న మహారథం, 26న చక్రస్నానం, చివరగా ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మళ్లీ అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో

శ్రీశ్రీశ్రీ విజయ గణపతి పందిరి రాట మహోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 18వ తేదీ నుండి నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ విజయ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసిపి కార్యాలయం ప్రక్కన ఈరోజు పందిరిరాట వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వయంగా తన చేతులు మీదగా రాట వేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరో 3 రోజులు విస్తారంగా వర్షాలు - అప్రమత్తంగా ఉండాలి: సీఎస్

హైదరాబాద్, (విశాఖ సమాచారమ్): మరో మూడు రోజుల్లో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఆదేశించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయం తో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కలెక్టరేట్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ జిల్లాల్లో పరిస్థితులపై ఆరా తీశారు. డీజీపీ అంజనీ కుమార్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

వర్షాల కారణంగా ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండి ఉన్నాయని ఆయా చెరువులకు గండ్లు పడకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే కాజ్ వేలు, కల్వర్టులు, వంతెనల వద్ద ముందు జాగ్రత్త చర్యగా తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. భారీ వర్షాలు, వరదలతో జరిగే నష్టాన్ని నివారించేందుకు సంబంధిత మండల స్థాయి రెవెన్యూ, పంచాయతీరాజ్, తదితర అధికారులతో తరచూ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించాలని చెప్పారు. అన్ని కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలన్నారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో తగిన సహాయక చర్యల కోసం స్థానిక అగ్నిమాపక, పోలీసు బృందాలను మోహరించాలని సీఎస్ సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి ఆహారం, మంచినీరు, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు.

శుక్రవారం నాతవరంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం

జిల్లా రెవిన్యూ అధికారి బిదయానిధి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఈ నెల 8వ తేదీ శుక్రవారం నాతవరంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈనెల 8వ తేది శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవలసినదిగా కోరారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకుని గురువూత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ మేరకు మురళి నగర్, వర్మ కాంప్లెక్స్ దగ్గర వైరామ ఫంక్షన్ హాల్‌లో కె.కె రాజు చేతులు మీదుగా ఉపాధ్యాయులకు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గొప్ప విద్యను అభ్యసించే విధంగా గురువులు తీర్చిదిద్దాలని అన్నారు. ఎక్కడ సరస్వతిదేవి కొలువై ఉంటుందో అక్కడ లక్ష్మిదేవి కూడా ఉంటుందన్నారు. పిల్లలు మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని తీర్చిదిద్దే బాధ్యత ప్రతి గురువు పై ఉండని ఉన్నారు. జగనన్న ప్రభుత్వంలో మంచి, నాణ్యమైన విద్యను అందిస్తుందని, ప్రతి విద్యార్థి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకునేలా టీచర్లు పిల్లలను తీర్చిదిద్దాలని కోరారు. పాఠశాలల్లో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేస్తే వెంటనే పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ

కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు పి.ఉషశ్రీ, వాచిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, సీనియర్ నాయకులు భరణికాన రామారావు, వార్డు అధ్యక్షులు నీలి రవి, కె.పి రత్నాకర్, పి.సునీత, డైరెక్టర్లు పైడి శ్రీను, ప్రసన్న రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీశ్, అమర్ రెడ్డి, ఉపాధ్యాయ పెద్దలు కృష్ణారావు మాస్టర్, అప్పారావు మాస్టర్, నాయుడు మాస్టర్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దిక్కులు - లెక్కలు

దిక్కులు : (1) తూర్పు (2) దక్షిణం (3) పడమర (4) ఉత్తరం

మూలలు: (1) ఆగ్నేయం (2) నైరుతి(3) వాయువ్యం (4) ఈశాన్యం

వేదాలు : (1) ఋగ్వేదం (2) యజుర్వేదం (3) సామవేదం (4) అథర్వణ వేదం

పురుషార్థాలు: (1) ధర్మ (2) అర్థ (3) కామ (4) మోక్ష

పంచభూతాలు: (1) గాలి (2) నీరు (3) భూమి (4) ఆకాశం (5) అగ్ని.

పంచేంద్రియాలు: (1) కన్ను (2) ముక్కు (3) చెవి (4) నాలుక (5) చర్మం.

లలిత కళలు : (1) కవిత్వం (2) చిత్రలేఖనం (3) నాట్యం (4) సంగీతం (5) శిల్పం.

పంచగంగలు : (1) గంగ (2) కృష్ణ (3) గోదావరి (4) కావేరి (5) తుంగభద్ర.

దేవతావృక్షాలు : (1) మందారం (2) పారిజాతం (3) కల్పవృక్షం (4) సంతానం (5) హరిచందనం.

పంచోపచారాలు : (1) స్నానం (2) పూజ (3) నైవేద్యం (4) ప్రదక్షిణం (5) నమస్కారం.

పంచామృతాలు : (1) ఆవుపాలు (2) పెరుగు (3) నెయ్యి (4) చక్కెర (5) తేనె.

పంచలోహాలు : (1) బంగారం (2) వెండి (3) రాగి (4) సీసం (5) తగరం.

పంచారామాలు : (1) అమరావతి (2) భీమవరం (3) పాలకొల్లు (4) సామర్లకోట (5) ద్రాక్షారామం.

షడ్రుచులు : (1) తీపి (2) పులుపు (3) చేదు (4) వగరు (5) కారం (6) ఉప్పు.

అరిషడ్వర్గాలు షడ్జణాలు : (1) కామం (2) క్రోధం (3) లోభం (4) మోహం (5) మదం (6) మత్సరం.

ఋతువులు : (1) వసంత(2) గ్రీష్మ (3) వర్ష (4) శరద్ (5) హేమంత (6) శిశిర

సప్త ఋషులు : (1) కాశ్యపుడు (2) గౌతముడు (3) అత్రి (4) విశ్వామిత్రుడు (5) భరద్వాజ (6) జమదగ్ని (7) వశిష్టుడు.

తిరుపతి సప్తగిరులు : (1) శేషాద్రి (2) నీలాద్రి (3) గరుడాద్రి (4) అంజనాద్రి (5) వృషభాద్రి (6) నారాయణాద్రి (7) వేంకటాద్రి.

సప్త వ్యసనాలు : (1) జూదం (2) మద్యం (3) దొంగతనం (4) వేట (5) వ్యభిచారం (6) దుబారాఖర్చు (7) కఠినంగా మాట్లాడటం.

సప్త నదులు : (1) గంగ (2) యమున (3) సరస్వతి (4) గోదావరి (5) సింధు (6) నర్మద (7) కావేరి.

నవధాన్యాలు : (1) గోధుమ (2) వడ్లు (3) పెసలు (4) శనగలు (5) కందులు (6) నువ్వులు (7) మినుములు (8) ఉలవలు (9) అలసందలు.

నవరత్నాలు : (1) ముత్యం (2) పగడం (3) గోమేధికం (4) వజ్రం (5) కెంపు (6) నీలం (7) కనకపుష్యరాగం (8) పచ్చ (మరకతం) (9) ఎరువు (వైడూర్యం).

నవధాతువులు : (1) బంగారం (2) వెండి (3) ఇత్తడి (4) రాగి (5) ఇనుము (6) కంచు (7) సీసం (8) తగరం (9) కాంతలోహం.

నవరసాలు : (1) హాస్యం (2) శృంగార (3) కరుణ (4) శాంత (5) రౌద్ర (6) భయానక (7) బీభత్స (8) అద్భుత (9) వీర.

నవదుర్గలు : (1) శైలపుత్రి (2) బ్రహ్మ చారిణి (3) చంద్రఘంట (4) కూష్మాండ (5) స్కందమాత (6) కాత్యాయని (7) కాళరాత్రి (8) మహాగౌరి (9) సిద్ధిధాత్రి.

దశ సంస్కారాలు : (1) వివాహం (2) గర్భాదానం (3) పుంసవనం (4) సీమంతం (5) జాతకకర్మ (6) నామకరణం (7) అన్నప్రాశనం (8) చూడకర్మ (9) ఉపనయనం (10) సమావర్తనం.

దశావతారాలు : (1) మత్స్య (2) కూర్మ (3) వరాహ (4) నరసింహ (5) వామన (6) పరశు రామ (7) శ్రీరామ (8) శ్రీకృష్ణ (9) బుద్ధ (10) కల్కి.

జ్యోతిర్లింగాలు:(1) హిమాలయపర్వతం - కేదారేశ్వరలింగం, (2) కాశీ - కాశివిశ్వేశ్వరుడు.

(3)మధ్యప్రదేశ్- మహాకాలేశ్వరలింగం,(4) ఓంకారే శ్వరలింగం. (5) గుజరాత్ - సోమనాథ లింగం, (6) నాగేశ్వరలింగం. (7) మహారాష్ట్ర - భీమశంకరం, (8)త్ర్యంబకేశ్వరం (9) ఘృష్ణేశ్వరం (10)వైద్యనాథేశ్వరం (11) ఆంధ్రప్రదేశ్ - మల్లికార్జునలింగం (శ్రీశైలం) (12)తమిళనాడు - రామలింగేశ్వరం

తెలుగు వారాలు : (1) ఆది (2) సోమ(3) మంగళ (4) బుధ (5) గురు (6) శుక్ర (7) శని.

తెలుగు నెలలు : (1) చైత్ర (2) వైశాఖం (3) జ్యేష్ఠం (4)ఆషాఢం (5) శ్రావణం (6) భాద్రపదం (7) ఆశ్వీయుజం (8) కార్తీకం (9) మార్గశిరం (10) పుష్యం (11) మాఘం (12) ఫాల్గుణం.

రాశులు : (1) మేషం (2) వృషభం (3) మిథునం (4) కర్కాటకం (5) సింహం (6) కన్య (7) తుల (8) వృశ్చికం (9) ధనస్సు (10) మకరం (11) కుంభం (12) మీనం.

తిథులు : (1) పాడ్యమి (2) విదియ (3) తదియ (4) చవితి (5) పంచమి (6) షష్ఠి (7) సప్తమి (8) అష్టమి (9) నవమి (10) దశమి (11) ఏకాదశి (12) ద్వాదశి (13) త్రయోదశి (14) చతుర్దశి (15) అమావాస్య /పౌర్ణమి.

నక్షత్రాలు : (1) అశ్విని (2) భరణి (3) కృత్తిక (4) రోహిణి (5) మృగశిర (6) ఆరుద్ర (7) పునర్వసు (8) పుష్యమి (9) ఆశ్లేష (10) మఘ (11) పుబ్బ (12) ఉత్తర (13) హస్త (14) చిత్త (15) స్వాతి (16) విశాఖ (17) అనురాధ (18) జ్యేష్ఠ (19) మూల (20) పూర్వాషాఢ (21) ఉత్తరాషాఢ (22) శ్రావణం (23) ధనిష్ఠ (24) శతభిషం (25) పూర్వాభాద్ర (26) ఉత్తరాభాద్ర (27) రేవతి.

తెలుగు సంవత్సరాల పేర్లు :

(1) ప్రభవ :- 1927, 1987, 2047, 2107
(2) విభవ :- 1928, 1988, 2048, 2108
(3) శుక్ల :- 1929, 1989, 2049, 2109
(4) ప్రమోదూత :- 1930, 1990, 2050, 2110
(5) ప్రజోత్పత్తి :- 1931, 1991, 2051, 2111
(6) ఆంగీరస :- 1932, 1992, 2052, 2112
(7) శ్రీముఖ:- 1933, 1993, 2053, 2113
(8)భావ:- 1934, 1994, 2054, 2114
(9)యువ:- 1935, 1995, 2055, 2115
10.ధాత:- 1936, 1996, 2056, 2116
11.ఈశ్వర:- 1937, 1997, 2057, 2117
12.బహుధాన్య:- 1938, 1998, 2058, 2118
13.ప్రమాది:- 1939, 1999, 2059, 2119
14.విక్రమ:- 1940, 2000, 2060, 2120
15.వృష:- 1941, 2001, 2061, 2121
16.చిత్రభాను:- 1942, 2002, 2062, 2122
17.స్వభాను:- 1943, 2003, 2063, 2123
18.తారణ:- 1944, 2004, 2064, 2124
19.పార్థివ:- 1945, 2005, 2065, 2125
20.వ్యయ:- 1946, 2006, 2066, 2126
21.సర్వజిత్తు:- 1947, 2007, 2067, 2127
22.సర్వధారి:- 1948, 2008, 2068, 2128
23.విరోధి:- 1949, 2009, 2069, 2129
24.వికృతి:- 1950, 2010, 2070, 2130
25.ఖర:- 1951, 2011, 2071, 2131
26.నందన:- 1952, 2012, 2072, 2132
27 విజయ:- 1953, 2013, 2073, 2133,
28.జయ:- 1954, 2014, 2074, 2134
29.మన్మద:- 1955, 2015, 2075 , 2135
30.దుర్ముఖి:- 1956, 2016, 2076, 2136
31.హేవళంబి:- 1957, 2017, 2077, 2137
32.విళంబి:- 1958, 2018, 2078, 2138
33.వికారి:- 1959, 2019, 2079, 2139
34.శార్వారి:- 1960, 2020, 2080, 2140
35.ప్లవ:- 1961, 2021, 2081, 2141
36.శుభకృత్:- 1962, 2022, 2082, 2142
37.శోభకృత్:- 1963, 2023, 2083, 2143
38. క్రోధి:- 1964, 2024, 2084, 2144,
39.విశ్వావసు:- 1965, 2025, 2085, 2145
40.పరాభవ:- 1966, 2026, 2086, 2146
41.ప్లవంగ:- 1967, 2027, 2087, 2147
42.కీలక:- 1968, 2028, 2088, 2148
43.సౌమ్య:- 1969, 2029, 2089, 2149
44.సాధారణ :- 1970, 2030, 2090, 2150
45.విరోధికృత్:- 1971, 2031, 2091, 2151
46.పరీదావి:- 1972, 2032, 2092, 2152
47.ప్రమాది:- 1973, 2033, 2093, 2153
48.ఆనంద:- 1974, 2034, 2094, 2154
49.రాక్షస:- 1975, 2035, 2095, 2155
50.నల:- 1976, 2036, 2096, 2156,
51.పింగళ:- 1977, 2037, 2097, 2157
52.కాళయుక్తి:- 1978, 2038, 2098, 2158
53.సిద్ధార్థి:- 1979, 2039, 2099, 2159
54.రౌద్ర:- 1980, 2040, 2100, 2160
55.దుర్మతి:- 1981, 2041, 2101, 2161
56.దుందుభి:- 1982, 2042, 2102, 2162
57.రుధిరోద్గారి:- 1983, 2043, 2103, 2163
58.రక్తాక్షి:- 1984, 2044, 2104, 2164
59.క్రోధన:- 1985, 2045, 2105, 216
60.అక్షయ:- 1986, 2046, 2106, 2166.

ఈ తరం పిల్లలకు నేర్పించండి. చదివించండి మరియు మనం మరోసారి మననం చేసుకుందాం.

రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు హామీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసిపి ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మాదంశెట్టి నీలబాబు అన్నారు. మీ భవిష్యత్తుకు చంద్రన్న గ్యారెంటీ కార్యక్రమం 84వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నీలబాబు మాట్లాడుతూ వివిధరకాల పన్నుల బాదుడే బాదుడు సరి కదా, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెట్రోల్ డీజల్, గ్యాస్ ధరలపై భారీగా ఈ ప్రభుత్వం సుంకం విధించిందని, చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగాలు లేక ఎంతో ఆవేదన చెందుతున్నారని విమర్శించారు. పీటన్నటిపై, అందరి భవిష్యత్తుకు నాది బాధ్యత అనే చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ద్వారా కార్యక్రమాన్ని రూపొందించారని ఆ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ భద్రతగా మీ భవిష్యత్తుకు మాది హామీగా 84 వార్డులో ప్రతి ఇంటికి వెళ్లాలని నీలబాబు తెలిపారు, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాలావు మోహన్, కనిరెడ్డి సత్యనారాయణ, తలారి లక్ష్మీప్రసాద్, పీళ్ళా తారకేష్, మామిడి రాధాకృష్ణ, వానపల్లి బాబురావు, సిరసుపల్లి సత్తిబాబు, డొంక దుర్గనాయుడు, శ్రీకాకుళం గణపతి, బత్తుల శ్రీనివాసరావు, రేబాక లోవరాజు, సిరసపల్లి రాజు, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

ఐటీడిఎ స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

ఐటీడీఏ పీవో వి. అభిషేక్

పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈనెల ఎనిమిదో తేదీన ఐటీడీఎలో నిర్వహించనున్న స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ బుధవారం ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఈనెల 10 తేదీన అరకులోయలో పర్యటిస్తున్న నేపథ్యంలో శుక్రవారం నిర్వహించ వలసిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని వెల్లడించారు. అర్జీదారులు స్పందన కార్యక్రమానికి రావద్దని సూచించారు.

'భారత్', 'సనాతన' పై ఆచితూచి మాట్లాడండి : మంత్రులతో మోదీ

దిల్లీ: 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' పేరిట రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రాలపై తాజాగా రాజకీయ దుమారం చెలరేగిన విషయం తెలిసిందే. అటు తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ 'సనాతన ధర్మం' పై చేసిన వ్యాఖ్యలూ తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ రెండు అంశాలపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించినట్లు తెలుస్తోంది. ఈ విషయాలపై ఆచితూచి మాట్లాడాలని కేంద్రమంత్రులకు సూచించినట్లు సమాచారం. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో 'భారత్' అంశాన్ని ప్రధాని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. 'భారత్' అంశంపై అతిగా స్పందించొద్దని కేంద్ర మంత్రులను ఆయన సూచించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. కేవలం సంబంధిత వ్యక్తులు మాత్రమే దీనిపై మాట్లాడాలని మోదీ స్పష్టం చేసినట్లు తెలిపాయి. రాష్ట్రపతి ఆహ్వాన పత్రికలలో పాటు జి-20 విదేశీ అతిథులకు పంపిణీ చేస్తున్న పుస్తకాల్లోనూ కేంద్ర ప్రభుత్వం ఇండియాకు బదులు భారత్ అని ముద్రించింది. దీంతో ఆంగ్లంలోనూ దేశం పేరు ఇక భారత్ మాత్రమే ఉండేలా మార్పులు తీసుకురానున్నట్లు ఊహగానాలు మొదలయ్యాయి.

'సనాతన' వ్యాఖ్యలు తిప్పికొట్టండి :

ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ 'సనాతన ధర్మం' పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపైనా ప్రధాని పరోక్షంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఆ వ్యాఖ్యలను సమర్థంగా తిప్పికొట్టాలని కేంద్ర మంత్రులకు ఆయన సూచించినట్లు సమాచారం. ''చరిత్రలోతుల్లోకి తొంగిచూడొద్దు. కానీ, రాజ్యాంగం ప్రకారం వాస్తవాలకు కట్టుబడి ఉండండి. సమకాలీన పరిస్థితుల గురించి మాట్లాడండి. వివాదాస్పద వ్యాఖ్యలకు సమర్థమైన స్పందన అవసరం'' అని మోదీ సూచించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

గతవారం తమిళనాడులోని ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ "సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి" అంటూ వ్యాఖ్యానించారు. ఇది కాస్తా తీవ్ర దుమారం రేపింది. ఆయన వ్యాఖ్యలపై భాజపా నేతలు, హిందూ సంఘాల ప్రతినిధులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. అటు విపక్ష పార్టీల కూటమి 'ఇండియా'లోని కొందరు నేతలు కూడా ఉదయనిధి వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయన వ్యాఖ్యలు మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఉదయనిధిపై తమిళనాడు, యూపీలో కేసులు కూడా నమోదయ్యాయి.

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో వంటగ్యాస్ ధర రూ.500లు మాత్రమే

అరకులోయ, (విశాఖ సమాచారమ్): బుధవారం అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా మిత్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్ పర్సన్ మరియు అరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి మాట్లాడారు. ఇండియా కూటమికి భయపడి, రాహుల్ గాంధీకి దేశంలో ప్రజాదరణ రోజు రోజుకు పెరుగుతున్న సందర్భంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ వంటగ్యాస్ ధర 200 రూపాయలు తగ్గించడానికి కారణం రాబోయే ఎన్నికలు. రానున్న రోజుల్లో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసమే ఈ తగ్గింపు అని 9 సంవత్సరాల కాలంలో పెంచిన నిత్యవసర సరుకుల ధరలు, వంట గ్యాస్, పెంచిన ధరల సంగతి ఏమిటి అని ప్రశ్నించారు. అదే విధంగా మోడీ గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ, సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. దీని సంగతి ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో వంట గ్యాస్ ధర కేవలం 500 రూపాయలకే ఇస్తున్నారు. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుంది. రాబోయే 2024లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే అన్ని రాష్ట్రాల్లో కూడా ప్రజలకు వంట గ్యాస్ ధర కేవలం 500 రూపాయలకు అందించడం జరుగుతుంది, 9 సంవత్సరాల కాలంలో పెంచిన నిత్య అవసర సరుకుల ధరలు తక్కణమే తగ్గిస్తాని హామీ ఇచ్చారు. దేశంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తక్కణమే కల్పించాలి అని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెంగంజి సోమేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోర్ర పాతురాజు, మండల ఉపాధ్యక్షుడు పాంగి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.చిన్నస్వామి, టి.భీమారావు, ఎస్.భగత్ రాం, జె.వెంకట బాబు, కోర్ర మిథుల తదితరులు పాల్గొన్నారు.

రియల్‌మీ సరికొత్త ఆవిష్కరణలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అత్యంత విశ్వసనీయ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ రియల్‌మీ. రియల్‌మీ నార్జో 60ఎక్స్ 5జి, రియల్‌మీ బడ్స్ టీ300 ను సరికొత్తగా ఆవిష్కరించింది. ఇవి 5జి స్పీడ్ ఫ్రాంటియర్ యువత ఆకాంక్షలను తీర్చడానికి అంకితం చేయబడింది, ఇది నెక్స్ట్-జెన్ టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తన స్థానాన్ని పటిష్టం చేస్తుంది. రియల్‌మీ బడ్స్ టీ300 అత్యాధునిక డిజైన్ అసాధారణమైన సౌండ్ క్వాలిటీతో ఉంది. వినియోగదారులకు మునుపెన్నడూ లేని విధంగా ఆడియో అనుభూతిని అందిస్తుంది. ఈ సందర్భంగా రియల్‌మీ ప్రతినిధి మాట్లాడుతూ వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికతను అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

'డేర్ టు లీప్' స్మార్ట్‌ఫోన్‌తో రెండు అద్భుతమైన ఉత్పత్తులను పరిచయం చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. రియల్‌మీ నార్జో 60ఎక్స్ 5జి, రియల్‌మీ బడ్స్ టీ300 రియల్‌మీ నార్జో సిరీస్ మా వినియోగదారులలో చాలా మందికి ఇష్టమైనవన్నారు. భారతదేశంలో 14 మిలియన్ల అకట్టుకునే యూజర్ బేస్‌ను కలిగి ఉందన్నారు. అత్యాధునిక సాంకేతికతను వినూత్న డిజైన్‌ను కలుపుకొని వినియోగదారులు తమ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని వ్యక్తపరుస్తూనే సాంకేతిక ధోరణులలో ముందంజలో ఉండేలా వారిని శక్తివంతం చేస్తుందన్నారు.

ఈ 5జి స్మార్ట్ ఫోన్ లో స్పీడ్ ఫ్రాంటియర్ శక్తివంతమైన కెమెరా, ఫాస్ట్ ఛార్జింగ్, పెద్ద బ్యాటరీ, ఆకర్షించే డిజైన్, స్లిమ్ ఫారమ్ ఫ్యాక్టర్, సమర్థవంతమైన 5జి చిప్‌సెట్, మల్టీ టాస్కింగ్ కోసం పుష్కలమైన ర్యామ్, నిల్వ సామర్థ్యాన్ని మిళితం చేస్తుందన్నారు. ఇది 50ఎంపీ ఏఐ కెమెరాను కలిగి ఉందన్నారు. వినియోగదారులు తమ సృజనాత్మకతను పూర్తి స్థాయిలో ప్రదర్శించడానికి అనుమతిస్తుందని తెలిపారు. 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో 33డబ్ల్యు సూపర్‌వూక్ ఛార్జింగ్ సాల్యూషన్ స్మార్ట్‌ఫోన్‌ను కేవలం 29 నిమిషాల్లో 50 శాతం వరకు ఛార్జ్ చేస్తుందన్నారు. రియల్‌మీ నార్జో 60ఎక్స్ 5జి వేగవంతమైన డేటా వేగాన్ని, సున్నితమైన ఆన్‌లైన్ అనుభవాలను నిర్ధారించే మీడియా టెక్ డైమెన్సిటీ 6100పైగా 5జి చిప్‌సెట్ ద్వారా ఆధారితమైనదన్నారు.

చంద్రబాబుపై విమర్శలు చేసే అర్హత మంత్రి అమర్‌కు లేదు

టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చిందని కోడి గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ పరిశ్రమలను తీసుకురాలేని అసమర్థుడు, ఎస్సీలకు న్యాయం చేయలేని మెరుగు నాగార్జున, ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా నడపలేని కారుమూరు నాగేశ్వరరావు, వైసిపి సోషల్ మీడియా, తెగ సంబరం పడిపోతున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఒక ప్రకటనలో జగన్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డిపై 31 క్రిమినల్ కేసులు 11 సీబీఐ కేసులు 7 ఈడీ కేసులు 13 పోలీస్ స్టేషన్ కేసులు 158 స్టే 320 హాజరు మినహాయింపు పిటిషన్లు ఇన్ని కేసులు మీ జగన్ రెడ్డి పై పెట్టుకుని చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత మీకుందా అని వెంకటరావు ప్రశ్నించారు. రాజకీయ జీవితం పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి మహామేత రాజశేఖర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత గౌరవాన్ని ఇచ్చి గౌరవించిన పార్టీని అడ్డం

పెట్టుకొని 43 వేల కోట్లు రూపాయలు అవినీతికి పాల్పడి విషయాన్ని సిబిఐ ఆధారాలతో సహ కోర్టులో ప్రాథమికంగా నిరూపించడంతో 16 నెలలు జైలు శిక్ష అనుభవించారని గుర్తు చేశారు. ఐటీ శాఖ చంద్రబాబుకు నోటీసు ఇచ్చిందని మంత్రులు, వైసీపీ సోషల్ మీడియా తెగ ఆరాట పడుతున్నారని వెంకటరావు మండిపడ్డారు. అసలు విషయానికి వస్తే అమరావతి నిర్మాణంలో సాపోజీ పోల్జీజ్ కంపెనీ ఐటీ దాడుల్లో చంద్రబాబు పేరు ఉన్నందున ఐటి శాఖ నోటీసులు జారీ చేశారని, దానికి చంద్రబాబు నాయుడు సమాధానాలు ఇచ్చారని, 2020లో చంద్రబాబు మాజీ పీఏ శ్రీనివాసరావు ఇంటిపై ఐటీ శాఖ దాడులు చేసిన సందర్భంగా 2000 కోట్లు దొరికాయని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపణలు చేశారని, శ్రీనివాసరావు ఇంట్లో దొరికిన దానిపై 13 పేజీలు ఐటి పంచనామాలో 2 లక్షలు 63 వేలు రూపాయలు దొరికాయని, పది తులాల బంగారం మాత్రమే ఉందని అప్పట్లో సాక్షి పత్రికలో మాత్రమే ఈ కథనాలు వచ్చాయని అన్నారు. ఈ కోడిగుడ్డు మంత్రికి అసలు విషయం తెలియక ఆన్ స్కిల్ ఆఫ్ పొలిటీషియన్ చంద్రబాబుపై విమర్శలు చేస్తూ మీడియా ముందు హడావిడి ఎక్కువైందని, అనకాపల్లి ఏరియా ఆసుపత్రికి ప్రభుత్వము నుండి సిటీస్కాన్ రిపేరుకు కోటి రూపాయలు తీసుకురాలేని అసమర్థ మంత్రి ప్రతిపక్షాలపై విమర్శలు చేయడానికి ముందుంటాడని, పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించారని, అలాగే 13 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెప్పిన దానికి ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉండవని హాఫ్ నాలెడ్జ్‌తో తనపై వచ్చిన విమర్శలకు కనబడవు వినబడవు అనే విధంగా ఉన్న కాలాన్ని నెట్టుకొస్తున్నారని వెంకటరావు ఎద్దేవా చేశారు.

పామును తినేందుకు బాత్రూంలో దూరిన గిరి నాగు..!

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఓ భారీ పాము. దాని పొడవు పది అడుగుల పైనే. ఆకలితో ఉంది. ఆహారం కోసం వెతుకుతోంది. ఇంతలో మరో పాము కనిపించింది. దాన్ని తినేందుకు వెంటాడింది. వేటాడి పట్టుకోవాలికి ప్రయత్నించింది. ఈ క్రమంలో ఓ వాష్ రూమ్‌లోకి వెళ్ళిపోయింది. అక్కడ భారీ శబ్దాలు వినిపించాయి. అనకాపల్లి జిల్లాలో ఓ భారీ గిరి నాగు హడలెత్తించింది. ఆహారం కోసం వెతుక్కుంటూ మరో పామును వెంబడించింది. బాత్రూం సమీపంలో ఉన్న కోళ్ల గూట్లోకి దూరింది. శబ్దాలు విని ఆందోళన చెందిన ఆ కుటుంబం భయంతో వణికిపోయింది.

అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో 13 అడుగుల గిరినాగు కలకలం సృష్టించింది. ఎలమంచిలి రమేష్ అనే రైతు ఇంట్ల ఆవరణలో ఉన్న బాత్రూంలోకి దూరింది. ఈ 13 అడుగుల గిరినాగు ఆహారం వెతుక్కుంటూ జెర్రీ గొడ్డు జాతి పామును వేటాడింది. దాన్ని తినటానికి వెంబడిస్తూ బాత్రూంలోకి దూరింది. అక్కడే కోళ్ళ గూడు ఉండడంతో అందులోకి వెళ్ళింది. దీంతో అక్కడ నుంచి శబ్దాలు రావడంతో భయభ్రాంతులకు గురైన రమేష్ స్థానిక స్నేక్ క్యాచర్ వెంకటేష్‌కు సమాచారం ఇచ్చారు. రంగంలో ఒక దిగిన స్నేక్ క్యాచర్ 13 అడుగుల గిరినాగును చాకచక్యంగా పట్టుకున్నారు. అక్కడ నుంచి తీసుకెళ్లి ఫారెస్ట్ రేంజ్ ఏరియాలో విడిచి పెట్టారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

సాధారణంగా గిరి నాగులు మనుషుల జోలికి రావు. ప్రాణహాని తలపెట్టవు. కానీ వాటి జీవనానికి భంగం

కలిగించాలని చూస్తే అంతే సంగతులు. నిటారుగా నిల్చుని నెత్తిన కాటేయడం గిరినాగు లక్షణం. అందుకే ఎక్కడ ఇటువంటి పాములు కనిపించినా దాన్ని డిస్టర్బ్ చేయకుండా పాములు పట్టే నేర్పరికి సమాచారం అందించాలి. పట్టుకొని వాటికి సురక్షిత ప్రాంతాలైన అడవుల వైపు వదిలిపెట్టాలి.

భక్తి శ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి పూజలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ పంచాయతీ బొట్టవానిపాలెం గ్రామంలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గ్రామ ప్రజలందరూ రామాలయంలో కృష్ణుడి విగ్రహం పెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అర్చకుడు అందుకూరి మురళీ శర్మ దంపతులు మొల్లి గంగాధర్ విగ్రహాన్ని వేదమంత్రాలతో పూజ చేసి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని పూజించారు. శ్రీకృష్ణుడు జగద్గురువుగా ఏలవబడి వ్యక్తిగా అలాగే గ్రామాల్లో ప్రతి వ్యక్తి మన సంస్కృతిని ధర్మాన్ని కాపాడాలని, ప్రజల్లో దేశభక్తి దైవభక్తి ఉండాలని, సంస్కృతి, సాంప్రదాయాల, ప్రతి ఒక్కరి పైన ధర్మాన్ని సంప్రదాయాలని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సారిపల్లి జోగినాయుడు, కోరుకొండ కొండయ్య, పల్లా గోవిందా, సారిపల్లి ఆనందం, సన్నిబాబు, తాతారావు, మాతృమూర్తులు సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు కస్తినర్ దాలిబోయిన సంజీవరావు, పరవాడ సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ వెన్నల అప్పలనాయుడు, గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోని మొదటి యూపీఐ ఏటీఎం

కార్డ్ స్కిమ్మింగ్, మోసగాళ్ళ నుంచి ఎలా రక్షిస్తుంది?

భారతదేశం ఇటీవలి సంవత్సరాలలో ఫిన్‌టెక్ రంగంలో చాలా పురోగతిని సాధిస్తోంది. ప్రపంచ స్థాయిలో భారతదేశం ఈ పరిశ్రమలో అగ్రగామిగా పరిగణించబడటానికి అనేక కారణాలు ఉన్నాయి. ఇప్పుడు వైట్-లేబుల్ యూపీఐ ఏటీఎం పేరు కూడా ఈ జాబితాకు జోడించబడింది. ఇది కార్డ్‌లెస్ నగదు ఉపసంహరణ కోసం రూపొందించబడింది. అంటే కార్డ్ లేకుండా డబ్బు విత్‌డ్రా చేసుకునే సదుపాయం అన్నట్లు. ఈ ఏటీఎం గురించి మీరు పూర్తి సమాచారాన్ని తెలుసుకోండి. అలాగే దాని ప్రయోజనాల గురించి కూడా తెలుసుకుందాం.

హిటాచీ పేమెంట్ సర్వీసెస్, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో మోసగాళ్ల ద్వారా కార్డ్ స్కిమ్మింగ్ ప్రమాదాన్ని పూర్తిగా తొలగించడానికి, అలాగే సురక్షితమైన లావాదేవీలను నిర్ధారించడానికి ఈ కొత్త ఆవిష్కరణతో ముందుకు వచ్చింది. అయితే ఈ మధ్య కాలంలో ఏటీఎం మోసాలు పెరిగిపోయిన నేపథ్యంలో సెక్యూరిటీగా ఉండేందుకు చర్యలు చేపడుతోంది ఆర్బీఐ.

కార్డ్ స్కిమ్మింగ్ ప్రమాదాన్ని ఎలా తొలగిస్తారు?

కార్డ్‌లెస్ నగదు ఉపసంహరణ ఏటీఎం వద్ద డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్‌ని భౌతికంగా ఉపయోగించకుండా కార్డ్ స్కిమ్మింగ్ ప్రమాదాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. కార్డ్ స్కిమ్మింగ్ అనేది కస్టమర్‌లు తమ కార్డ్‌లను ఇన్‌సర్ట్ చేసినప్పుడు కార్డ్ నంబర్‌లు, పిన్‌లతో సహా కార్డ్ సమాచారాన్ని పొందడానికి ఏటీఎంలు లేదా పాయింట్-ఆఫ్-సేల్ టెర్మినల్స్‌లో పరికరాలను అమర్చే ఒక రకమైన మోసం.

బ్యాంకింగ్ కార్డ్‌లకు పరిమిత ప్రాప్యత ఉన్నవారికి బ్యాంకింగ్ సేవలను అందించడమే తమ అత్యాధునిక మనీ స్పాట్ UPI ATM లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ చెప్పింది యూపీఐ ఏటీఎం ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌పై రూపొందించారు. ఇది లెగసీ లావాదేవీల ప్రాసెసింగ్, ఏటీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ల నుంచి అభివృద్ధి చెందిన సాంకేతికతతో అధునాతన పరిష్కారాల కోసం మార్గాన్ని సూచిస్తుంది. 3,000 ఏటీఎం స్థానాల్లో కర్ణాటక్ నగదును అందించే ఏకైక వైట్ లేబుల్ ఏటీఎం ఆపరేటర్ హిటాచీ పేమెంట్ సర్వీసెస్.

హిటాచీ పేమెంట్ సర్వీసెస్ క్యాష్ బిజినెస్ ఎండీ, సీఈవో సుమిల్ వికాంసి, దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న చెల్లింపు మోడ్‌గా యూపీఐ ప్రాముఖ్యతను హైలైట్ చేసారు. ఇది డిజిటల్ లావాదేవీల వాల్యూమ్‌లలో 50 శాతానికి పైగా వాటాను కలిగి ఉందని TOI నివేదించింది.

హిటాచీ పేమెంట్ సర్వీసెస్ ఏటీఎం సేవలు, నగదు రీసైక్లింగ్ మెషీన్లు, వైట్ లేబుల్ ఏటీఎం, పీఓఎస్ సొల్యూషన్స్, టోల్, ట్రాన్సిట్ సొల్యూషన్స్, పేమెంట్ గేట్‌వే సొల్యూషన్స్ వంటి సేవలను అందిస్తుంది.

ప్రభుత్వాసుపత్రిలో చిన్నపిల్లల డాక్టరును నియమించండి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి వస్తున్న రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అందుబాటులో ఉన్న వైద్యుల సేవలు సంతృప్తికరంగానే ఉన్నట్టు ఆసుపత్రికి వస్తున్న రోగులు చెప్తున్నారు. యలమంచిలికి అటు మండల కేంద్రం నుండి, మున్సిపాలిటీ కేంద్రం కావడం వలన చుట్టుప్రక్కల గ్రామాల నుండి, జాతీయ రహదారి ఉండుట వలన రహదారి పరిధిలో గల రోడ్డు ప్రమాద కేసులు కూడా యలమంచిలి ఆసుపత్రికే తీసుకొస్తారు.

ఇక్కడ ఇది వరకు పనిచేసిన డాక్టర్ వినోద్ కుమార్ ఉన్నంత వరకు ఆయన పెడియాట్రిషియన్ కూడా కావడంతో చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందించే వారు. ఆయన కొంతకాలం క్రితం ఇక్కడ నుంచి బదిలీ కావడంతో అప్పటి నుంచి వారంలో సోమవారం, మంగళ వారం నాడు మాత్రమే చిన్నపిల్లల డాక్టర్ వస్తుంటారు.

ఆ రెండు రోజులు కూడా డాక్టర్ వస్తారని ఖచ్చితంగా చెప్పలేమని అక్కడి సిబ్బంది చెప్తున్నారు. ఇటువంటి పరిస్థితులు యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్నందున పట్టణ, పరిసర ప్రాంతాలలో గల చిన్నపిల్లలకు ఎటువంటి ఆనారోగ్యం వచ్చినా పట్టణంలో చిన్నపిల్లలకు సంబంధించి ప్రైవేటు ఆసుపత్రులలో కూడా స్పెషలిస్ట్‌లు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో అనకాపల్లి కానీ, వైజాగ్ గాని తీసుకు వెళ్ళాల్సి వస్తోందని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి చిన్నపిల్లల డాక్టర్‌ని నియమించి ప్రతీ రోజు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుకున్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు సిద్ధమైన ఉపమాక వెంకన్న ఆలయం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతం పై స్వయం వ్యక్తంగా వేయించేసియున్న శ్రీ కళ్ళ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ క్షేత్రపాలకుడు నారద మహాముని ప్రతిష్టితమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి సన్నిధిలో గురువారం సాయంత్రం నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు.

దీనిలో భాగంగా గురువారం ఉదయం కొండపై గల మూలవిరాట్‌కు కొండ దిగువున ఆలయంలోనూ, ఉపాలయాలలోనూ ఉదయం నిత్య కార్యక్రమములు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. కృష్ణాష్టమి వర్ధదినంలో గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను యశోదా దేవి ఒడిలో కూర్చుని కృష్ణుడు పాలు తాగుతున్నట్టుగా అలంకరణ జరుగుతుందని చెప్పారు. దీనిలో భాగంగా సాయంత్రం 6 గంటలకు యశోదా దేవికి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి వరుసగా ధూపహారతి, చంద్ర హారతి, గరుడ హారతి, నక్షత్ర హారతి, పీఠ హారతి, గజహారతి, కుంభ హారతులు సమర్పించడం జరుగుతుందని చెప్పారు. తర్వాత విశేష అర్చనలు అష్టోత్తర శతనామ పూజలు పూర్తిచేసి విశేష ప్రసాదములు పండి వంటలు ప్రత్యేకంగా నివేదనలు చేసి నీరాజన మంత్రపుష్పములు అనంతరం భక్తులందరికి తీర్థగోష్ఠి ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

స్వామివారి ప్రత్యేక ఉత్సవంలో భాగంగా రాత్రి 7 గంటలకు కొండపై గల మూలవిరాట్ సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకము, బాల భోగ నివేదనలు, తిరిగి ఆరాధనలు సాయంకాల నివేదనలు పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. కృష్ణాష్టమి ఉత్సవములలో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని రాజాధిరాజు వాహనంలో వేంచేపు చేసి దేవాలయం ప్రాంగణంలో గల స్వామివారి ఖాళీ స్థలంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహ వాచనము నిర్వహించి, ఉట్ల పండుగ సంబరాన్ని నిర్వహించిన తర్వాత గ్రామ తిరువీధి సేవ చేయడం జరుగుతుందని చెప్పారు. నిజ శ్రావణమాసం నాలుగవ శుక్రవారం కూడా కావడంతో అదే రోజు సాయంత్రం గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలో వేంచేపు చేసి గ్రామ తెలుగు సేవా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సేస్పాటు వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు, దేవస్థానం సిబ్బంది, గురవయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల కోసం పుట్టక ముందే బిడ్డను బేరం పెట్టిన తల్లి

చిన్నారి కోసం ఇద్దరి మధ్య గొడవ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ తల్లి తన రెండు రోజుల బాబును విక్రయించేందుకు యత్నించింది. విషయం తెలుసుకున్న 3 టౌన్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన గొసంగి దేవి భర్త, ఇద్దరు పిల్లలతో ఉంటోంది. భర్త కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే దేవి గర్భం దాల్చగా బిడ్డను పోషించే స్తోమత లేకపోవడంతో పుట్టిన వెంటనే బిడ్డను అమ్మాలని భావించింది. ఇదే విషయాన్ని దుబ్బ ప్రాంతంలోని UPHCలో పనిచేసే సలూరికే జయకి తెలిపింది. డబ్బులకు ఆశపడిన జయ నాగారంకు చెందిన అమీనా బేగంకు, ఆటోనగర్‌కు చెందిన షబానా బేగంలకు బిడ్డను అమ్మేందుకు బేరసారాలు మొదలుపెట్టింది. అదబిడ్డ పుడితే లక్ష రూపాయలు అని, మగబిడ్డ పుడితే లక్షన్నర రూపాయలని రేటు నిర్ణయించింది. అమీనా బేగం, షబానా బేగంల వద్ద దేవి రూ.5 వేల చొప్పున అడ్వాన్స్ తీసుకుంది. నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గొసంగి దేవి మగ బిడ్డకు జన్మనివ్వడంతో డెలివరి ఖర్చు రూ.20 వేలు షబానా బేగం కట్టింది.

ఈ నెల 3న సోమవారం సాయంత్రం అంబేద్కర్ కాలనీ చౌరస్తాలోని పాత థియేటర్ వద్ద గొసంగి దేవి, ఆశా వర్కర్ సలూరికే జయలు గొడవపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మూడవ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని వారిని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పసి కందును విక్రయించేందుకు యత్నించిన తల్లి గొసంగి దేవి, ఆశ వర్కర్ సలూరికే జయ, కొనేందుకు ప్రయత్నించిన అమీనా బేగం, షబానా బేగంలను పోలీసులు అరెస్టు చేశారు. పసికందును ఐసిడిఎస్ సిబ్బందికి అప్పజెప్పి, నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు. వారి నుంచి రెండు సెల్ ఫోన్లు, 20 వేల నగదును స్వాధీనపరుచుకున్నామని చెప్పారు.

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న పేర్ని

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహా పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. నారా లోకేష్ యువగళం 206వ రోజు పాదయాత్ర ప్రస్తుతం భీమవరం అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు యువగళం పాదయాత్రలో భాగంగా విశాఖ ఉమ్మడి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ తెరువుపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకురాలు కలం పద్మిని పాల్గొన్నారు. నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న ఆమె లోకేష్ యువగళం యాత్రకి సంఘీభావం తెలిపినట్లు తెలిపారు. నియోజకవర్గములో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని లోకేష్ సూచించారన్నారు.

పరేడ్ గ్రౌండ్ ఎవరిది? ముందే దరఖాస్తు చేశామంటున్న కాంగ్రెస్

అధికారిక కార్యకమం అంటున్న బీజేపీ

సెప్టెంబర్ 17వ తేదీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. సమయం దగ్గర పడుతుండటంతో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడి రాజుకుంటోంది. తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం కేంద్రంగా తెలంగాణ పాలిటిక్స్ ఎప్పుడు లేని విధంగా కొత్త కొత్త మలుపులు తిరుగుతున్నాయి. మూడు నెలల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటం, మరో వైపు విమోచన దినోత్సవం సమీపిస్తుండటంతో ఆ తేదీన తమ బలబలాలను చూపించుకునేందుకు ఆయా పార్టీలు సన్నద్ధమవుతున్నాయి.

అయితే ఈనెల 17వ తేదీన తెలంగాణ విమోచన దినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని, అంతేకాకుండా పాలిటికల్ మైలేజీ పొందాలని కాషాయం నేతలు భావిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను గత యేడాది నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు, బైరాన్‌పల్లి లాంటి ఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించే విధంగా ఎగ్జిబిషన్ నిర్వహించారు. గత యేడాది తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అదే సంప్రదాయాన్ని ఈ యేడాది కూడా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల యేడాది కావడంతో ఈ సారి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజల్లోకి వెళ్ళేలా ప్లాన్ చేస్తున్నారు. సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్ వేదికగా నిర్వహించే ఈ సభకు కేంద్ర ప్రభుత్వ పెద్దలను ఎవరిని రప్పించాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నారు.

ఈ నెల 16,17,18 వ తేదీల్లో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశాలను నిర్వహిస్తోంది. అందులో భాగంగా సెప్టెంబర్ 17న పరేడ్ గ్రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు సిద్ధమైంది.

పరేడ్‌గ్రౌండ్‌లో సభకు అనుమతించాలని కోరుతూ కంటోన్మెంట్ అధికారులకు లేఖను కూడా రాశారు. సభా స్థలాన్ని స్వయంగా రేవంత్ రెడ్డి పరిశీలించారు. సడెన్‌గా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లోనే కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహిస్తామని చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ షాక్‌కు గురైంది. తాము ముందుగా సభ నిర్వహణ అనుమతి కోసం లేఖ రాసిన నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్‌ను తమకే కేటాయించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో వేదికపై నుంచి ఎన్నికల శంఖారావం పూరించాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ వేదిక మార్చుకోక తప్పని పరిస్థితి ఎదురైంది. ఇప్పటికే దీలా పద్మ కమలనాథులు తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించి ఏ మేరకు మైలేజ్ సాధిస్తారో అన్నది వేచి చూడాలి.

Sugar Free
Fitearly
సడిపయస్సులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధనశాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776